# జీవనోపాధులు

... భవితవ్యం

**జనవరి 2016**

# గిరిజనాభివృద్ధి



ఉపాధి నిరంతరాయత !

*పొంగల్ శుభాకాంక్షలు! మకర సంక్రాంతి శుభాకాంక్షలు!*
*యువజనోత్సవ శుభాకాంక్షలు! గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు!*
*వివేకానందుణ్ని, అంబేద్కర్‌ను, గాంధీజీని స్మరించుకుందాం!*

నేతాజీ మరోసారి వార్తల్లోకెక్కారు. ఆయన 1945, ఆగస్టు 18న విమానం కూలిన ఘటనలో మరణించారని భారత ప్రభుత్వం అంగీకరించింది.

గిరిజన తెగలు (ఆదివాసీలు, ఎక్కువగా షెడ్యూల్డ్ తెగలుగా పేర్కొనబడేవారు) దేశ జనాభాలో 8.6% మంది ఉన్నారు. వీరి సంఖ్య 100 మిలియన్లు పైనే ఉండవచ్చు. భౌగోళికంగా విడిగా ఉండడం, వెనుకబాటుతనం, ప్రత్యేకమైన సంస్కృతి, భాష, మతం, ఇతరులతో కలవడానికి బిడియం మొదలైనవి వీరి ప్రత్యేక లక్షణాలు. వీరిలో సుమారు 75 తెగలు ప్రత్యేకంగా నిస్సహాయ గిరిజన బృందాలుగా పేర్కొనవచ్చు. వీరు ఏజెన్సీ/గిరిజన సబ్‌ప్లాన్ ప్రాంతాలలో, తమ సొంత నివాస ప్రాంతాలు లేదా/మరియు ప్రధానస్రవంతిలో భాగంగా వీరి కోసం ఏర్పరిచిన శిబిరాలలో నివసిస్తారు. గిరిజన కుటుంబాలలో సుమారు 75% పేదలు, నిస్సహాయులు. వీరికి ఎన్ని ప్రత్యేక విశేష హక్కులు, అధికారాలు, పథకాలు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు/ప్రాజెక్టులు, ఎస్టీ కార్పొరేషన్లు, గిరిజన మార్కెటింగ్ సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికీ, వీరి జీవనోపాధి స్థితి అంతంత మాత్రంగా ఉంటోంది. వీరిలో అక్షరాస్యత తక్కువ. వీరి ఆరోగ్య సూచికలూ అంతంత మాత్రమే. అందువల్ల వీరిని సంఘటితం చేసి, సంస్థలుగా ఏర్పరచి, వీరి సామర్థ్యాలు పెంపొందించి, వీరి కోసం ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'గిరిజనాభివృద్ధి'ని పరిశీలించింది.

ఎలాగైనా వీలు కల్పించుకుని డి.డి. కోశాంబి రచించిన 'కల్చర్ అండ్ సివిలైజేషన్ ఇన్ ఏన్సియంట్ ఇండియా' అన్న పుస్తకాన్ని చదవండి.

ఈ నెల అనుబంధంలో భాగంగా 'బృహత్తర ప్రయత్నం' కింద 'శ్రీ నారాయణ ధర్మ పరిపాలన'ను; క్షేత్రం కింద 'హిమాలయ ప్రాంతం'ను; లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్ నోట్స్ కింద 'అండర్‌స్టాండింగ్ సెల్ఫ్ & లైవ్లీహుడ్స్ ఫ్రేం వర్క్' అన్న అంశాలను ఇవ్వడం జరిగింది.

ఈ-లింక్స్‌లో భాగంగా 'రిస్టోరింగ్ లైవ్లీహుడ్స్ అండ్ బ్యాక్‌వాటర్ ఫిషింగ్' అన్న వీడియోను, 'కల్చర్ అండ్ సివిలైజేషన్ ఇన్ ఏన్షియంట్ ఇండియా' అన్న పుస్తకాన్ని, విలువగొలుసు/ఉపరంగం కింద (దానిమ్మ మరియు మేకమాంసం ఉపరంగం /ఛత్తీస్‌గఢ్'ను ఇవ్వడం జరిగింది.

ఈ నెల నుంచి సమకూర్చిన డైలీ నోట్స్‌ను, ఇతర ఈ-జీవనోపాధుల కోర్సు అంశాలను ఒక లింకు రూపంలో అందిస్తున్నాము.

ఈ సంచిక చదవడం మీకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వసిస్తూ...

మీ

'జీవనోపాధుల' టీం

**ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలోని 70 దేశాలలో 370 మిలియన్ల మూలవాసులు ఉన్నారని, ఇది ప్రపంచంలోని 6% జనాభాకు సమానమని తెలిపింది.**




**భావాలను సంక్షిప్తంగా, సులువుగా మరియు స్పష్టంగా చెప్పడం ఒక కళ.**

**ఈ నెల జీవనోపాధులు, అనుబంధాలు మరియు ఈ-కోర్సు**












**జీవనోపాధులు** ... భవితవ్యం


ఎడిటర్ ఇన్ చీఫ్ : జి. మురళీధర్
సీనియర్ ఎడిటర్ : టి. వెంకటేశ్వర్లు
వర్కింగ్ ఎడిటర్ : యస్.లక్ష్మణ్
సంపాదక సాహచర్యం : వి. అరవింద్
: కె. ఛాయా దేవి
: కె. రమేష్



**మాతో/మాదారిలో**

ఎ. ఉమ
జి. జానకి
జి. దయానంద్
వి. దీప్తి
కె. భారతి
బి. మధుసూదన్
పి. మధుసూదన్
కె. మంజుల
కె. కృష్ణ చైతన్య
వి. మురళీధర్
టి. నిర్మల
సి. రమేష్
ఎం. రవికృష్ణ
జి. రవిందర్
ఎం. లావణ్య
ఎ. వెంకట రమణ
కె. శ్రీదేవి
ఎం. సుగుణశ్రీ


**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**


**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ALPL)**

**సహకారంతో**



Contact:
Mobile: 9885499297
web: www.aksharakriti.org,
www.livelihoods.net.in
e-mail: akshara@aksharakriti.org,
jeevanopadhulu@gmail.com

**చిరునామా**
C/o. Akshara Network
for Development Support Services
HIG - II, B-25, F - 6, APHB కాలనీ
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 044


## ఈ సంచికలో...


**ప్రత్యేకం**

**ఫోకస్: గిరిజనాభివృద్ధి** 11

**హోమియోపతి కేంద్ర పరిషత్తు (సవరణ) బిల్లు, 2015** 17

నెలనెలా..

సంపాదకీయం 2

స్పందన మరియు న్యూస్ 4

జాతీయ వార్తలు 5

క్షేత్రం - **నాసిక్** 6

సుక్షేత్రం - **కోరగ ఆదిమ తెగలు**

మథనం - **ఉపాధి నిరంతరాయత !** 7

సంభాషణ - **ఆమ్‌ఆద్మీ, నిస్సహాయులు, కమ్యూనిటీ లీడర్, క్షేత్రస్థాయి కార్యకర్త,** 8

అభివృద్ధి కార్యకర్త సంభాషణ 10

అభివృద్ధి సంస్థ - **కమ్యూనిటీ ఆర్గనైజేషన్, సహాయక సంస్థ, శిక్షణా సంస్థలు** 18

క్షేత్రంలో - **సంస్థ, పథకం/కార్యక్రమం, సదుపాయం** 19

నూతన జీవనోపాధులు - **పాల సేకరణ కేంద్రం** 20

వ్యాపారం - **వ్యక్తిగత, సమిష్టి, సామాజిక** 20 & 21

జీవన తంత్రం - **పరివర్తన** 21

పుస్తకాలు - క్లాసిక్ పుస్తకం : **ది కల్చర్ అండ్ సివిలైజేషన్ ఆఫ్ ఏన్సియెంట్ ఇండియా** 22

లేటెస్ట్ పుస్తకం : **మెటీరియల్ కల్చర్ ఆఫ్ ది ఒరిస్సన్ ట్రైబల్స్**

లేటెస్ట్ పుస్తకం : **సోషియో-ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్**

'యోగ'క్షేమం 23

**ఈ-వనరులు:** **విలువ గొలుసు విశ్లేషణ** : పొమొగ్రానైట్ వ్యాల్యూచైన్ ఎనాలిసిస్ 22
**ఉపరంగం** : గోట్ మీట్ - సబ్‌సెక్టార్ స్టడీ ఇన్ ఛత్తీస్‌ఘడ్
**పుస్తకం** : కల్చర్ అండ్ సివిలైజేషన్ ఆఫ్ ఏన్సియెంట్ ఇండియా
**వీడియో** : రీస్టోరింగ్ లైవ్లీహుడ్స్, బ్యాక్‌వాటర్ ఫిషింగ్

బృహత్ ప్రయత్నం : శ్రీ నారాయణ ధర్మ పరిపాలన యోగం
క్షేత్రం : హిమాలయ ప్రాంతం
లైవ్లీహుడ్ మేనేజ్‌మెంట్ నోట్స్ : అండర్‌స్టాండింగ్ సెల్ఫ్ & లైవ్లీహుడ్స్ ఫ్రేంవర్క్

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: **186 - 207**



గమనిక: ఇందులో ప్రచురించిన రచనల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి. వాటిని పత్రిక అభిప్రాయాలుగా భావించకూడదు.

## స్పందన




**డి**సెంబర్ జీవనోపాధుల పత్రికలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అనే సంచిక చాలా బాగుంది. మీ బృందానికి ధన్యవాదములు.

సేవా భారతి టీం.



**రైతులందరికి 'ప్రధాన మంత్రి పంటల బీమా యోజన (PMFBY)' నుండి లబ్ధి చేకూరుతుందా?**

## ➤➤ న్యూస్ ◄◄

**✠ ఖరీఫ్ నుంచే రైతులకు 9 గంటల విద్యుత్తు – ముఖ్యమంత్రి:**

ఖరీఫ్ నుంచి పగటిపూట 9 గంటల విద్యుత్తు అందించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. విద్యుత్తు ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రాజెక్టుల పనులు వేగం పుంజుకోవాలని మరియు 2018 నాటికి 25 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

**✠ తెలంగాణ కరువు సాయం రూ.791 కోట్లు:**

తెలంగాణ కరువుతో అల్లాడుతున్న రైతాంగానికి కేంద్రం భారీ సాయం ప్రకటించింది. రాష్ట్రానికి కరువు సాయంగా రూ.791 కోట్లు ఇస్తున్నట్లు కేంద్ర వ్యవసాయం శాఖ మంత్రి ప్రకటించారు. తెలంగాణకు కరువు సాయంపై ఏర్పాటుచేసిన అత్యున్నత స్థాయి కమిటీ నిర్ణయం ఆధారంగా ఈ మొత్తాన్ని మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ కూడా ఇంత భారీ సాయం ఎన్నడు పొందలేదని ఆయన పేర్కొన్నారు.

**✠ 2 లక్షల రెండు పడక గదుల ఇళ్ళు:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రెండు పడక గదుల ఇళ్ళ పథకాన్ని రానున్న ఆర్థిక సంవత్సరంలో మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్ళేలా ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 2016–17లో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షలకు పైగా రెండు పడక గదుల ఇళ్ళను నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు రాబోయే బడ్జెట్‌లో రూ.13 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో నూతన గృహ నిర్మాణ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని ఇళ్ళు నిర్మించాలనే అంశంపై గృహ నిర్మాణ శాఖ అధికారులు దృష్టి సారించారు. జిల్లాల వారీగా, నియోజకవర్గాలకు ఎన్ని ఇళ్ళు కేటాయించాలనే విషయంపై గణాంకాలు సిద్ధం చేస్తున్నారు. 2015–16 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 60 వేల రెండు పడక గదుల ఇళ్ళను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఏడాది నుంచి క్రమంగా నిర్మాణాల సంఖ్యను పెంచుకుంటూ వెళ్ళాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించడంతో ఆ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు.

**✠ ఉపాధి హామీ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకత, నిబద్ధతతో నెరవేరుస్తున్నందుకు గాను కేంద్ర ప్రభుత్వం పురస్కారం ప్రదానం చేయనుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అందుకోనున్నారు.

**✠ సాంకేతిక పరిజ్ఞానంపై సర్వేయర్లకు శిక్షణ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్వేయర్లకు కర్నూలు జిల్లా బి.తాండ్రపాడులో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆం.ప్ర రెవెన్యూ శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంపై సర్వేయర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 17,137 గ్రామ పటాలను డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. త్వరలో ప్రతి జిల్లాలో డీజీపీఎస్ యంత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

**✠ ఆంధ్రప్రదేశ్ కరువు సాయం రూ.431 కోట్లు:**

ఆంధ్రప్రదేశ్ కరువు సాయంగా రూ.431.77 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కరువు ప్రాంతాలకు అందించాల్సిన సాయంపై హోంశాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రులు సమావేశమై ఈ మొత్తాన్ని మంజూరు చేస్తున్నట్లు కేంద్ర మంత్రులు తెలిపారు.

(మూలం: ఈనాడు, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ) ✸

# జాతీయ వార్తలు

**✠ ఎల్పీజీ వినియోగదారుల కోసం 'www.mygov.in':**

ఎల్పీజీ వినియోగదారులకు మెరుగైన ఎల్పీజీ సేవలు అందించటం, వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం వెబ్‌సైట్లను ప్రారంభించింది కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ. ఈ విషయాన్ని ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది. www.mygov.in, www.mylpg.in వెబ్‌సైట్ల ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు తమ సూచనలు, సలహాలు పంపవచ్చని తెలిపింది. వాటన్నింటినీ పరిశీలించి విలువైన వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పింది. దీంతో తమ సేవలు మెరుగుపడటానికి ఆస్కారం ఏర్పడుతుందని తెలిపింది.

**✠ కరువు పీడిత రాష్ట్రాలకు సహాయం ప్రకటించిన కేంద్రం:**

కరువు పీడిత నాలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రూ.2553 కోట్ల సాయం ప్రకటించింది. జాతీయ విపత్తు నిర్వహణ నిధుల కింద రాష్ట్రాలకు నిధులు విడుదల చేయనున్నారు. కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.434 కోట్లు, ఒడిశాకు రూ.815 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.1304 కోట్లు మరియు తెలంగాణకు రూ.791 కోట్లు మంజూరు చేశారు.

**✠ యాచకవృత్తి నియంత్రణకు త్వరలో కేంద్ర పథకం:**

దేశంలో పెరిగిపోతున్న యాచకవృత్తి నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇళ్ళులేని వారికి ఇళ్ళు, అనాథలకు ఆశ్రయం, ఆరోగ్య సౌకర్యం, వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించేలా త్వరలోనే ఓ పథకం ప్రవేశ పెట్టనుంది. గతంలో 1992-1998 వరకు ఇలాంటి పథకం అమలు చేశారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఈ పథకం సిద్ధం చేస్తోంది. ఆహారం, ఆవాసం, ఆరోగ్య రక్షణ తదితర సాధారణ సేవలు అందించడం, కౌన్సిలింగ్, అనాథలకు పునరావాసం కల్పించడం వంటివి పథకం లక్ష్యాలుగా ఉన్నాయి. దీనిని పక్కాగా, పారదర్శకంగా అమలు చేసేందుకు లబ్ధిదారుల వివరాలు ఆధార్‌తో అనుసంధానం చేసి కంప్యూటరీకరణ చేస్తారు. పేదరికం అంచనాలపై ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం చేపట్టిన అధ్యయనం ప్రకారం భారత్‌లో 34 కోట్ల మంది ఇటువంటి అభాగ్యులు ఉన్నారు. దక్షిణాసియాలో ఆఫ్ఘన్ తర్వాత పేదరికంలో రెండో స్థానం భారత్‌దే. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 4.13 లక్షల మంది యాచకులు ఉన్నారు. వీరిలో 3.72 లక్షల మంది ఏ పనీ చేయరు. 41,400 మంది మాత్రం కొంత వరకు పని చేయగలరు.

**✠ 'అంకుర్ భారత్' పథకం ప్రారంభం:**

'అంకుర్ భారత్' పథకాన్ని ప్రధానమంత్రి 16.01.16న ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్తల్ని ప్రోత్సహించడంపై మార్గ సూచీ విడుదల చేయనున్నారు. ఈ పథకం ద్వారా పదేళ్ళలో లక్ష పరిశ్రమలు ఏర్పటయ్యే అవకాశముందనీ, 50 వేల కోట్ల డాలర్ల సంపద సమకూరుతుందని కేంద్రం అంచానవేస్తోంది. 'అంకుర్ భారత్' ద్వారా 35 లక్షల మందికి ఉపాధి మార్గాలు లభిస్తాయని భావిస్తున్నారు.

**✠ అటల్ పింఛన్ 'సహాయం' మార్చి 31 వరకు:**

అటల్ పింఛన్ యోజన పథకానికి (my) కార్మికులు చెల్లించే చందాలో సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరించేందుకు ఉద్దేశించిన గడువును కేంద్రం పొడిగించింది. ఈ ఏడాది మార్చి 31 వరకు ఈ పథకంలో చేరే అసంఘటితరంగ కార్మికులకు దీనిని వర్తింపజేసినట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. అసంఘటితరంగ కార్మికుల కోసం ఈ పథకాన్ని తెచ్చారు. ఆ కార్మికులకు నిర్ధారిత రిటైర్మెంట్ వయసు పూర్తయ్యాక నెలకు రూ.1,000 నుంచి రూ.5,000 వరకు పింఛను అందిస్తారు. గతేడాది జూన్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన కేంద్రం.. తొలి ఆరు నెలల్లో అంటే గత డిసెంబర్ 31 నాటికి ఈ పథకంలో చేరే కార్మికులు ఏటా చెల్లించే చందా 51 శాతం లేదా రూ.1,000లో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ఐదేళ్ళ పాటు చెల్లిస్తామంది. ఈ పథకంలో ఇప్పటివరకు దాదాపు 12 లక్షల మంది కార్మికులు చేరారు. అయితే మరింత మందికి ప్రయోజనం కల్పించేందుకు గడువు పెంచారు.

**✠ రబీలో తగ్గిన పంటసాగు:**

గతంతో పోలిస్తే ఈ రబీ సీజన్‌లో దేశంలో పంట సాగు తగ్గింది. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం 2014-15 సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ వరకు సాగు చేసిన పంట విస్తీర్ణం 567.68 లక్షల హెక్టార్లు. అదే 2015-16 సంవత్సరంలో జనవరి ఒకటి వరకు 541.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో విత్తనాలు వేశారు. గోధుమలు, తృణధాన్యాల పంట విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.

**✠ బియ్యం ఎగుమతుల్లో థాయ్‌లాండ్‌ను అధిగమించిన భారత్:**

బియ్యం ఎగుమతుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉండే థాయ్‌లాండ్‌ను భారత్ అధిగమించింది. 2015లో 10.23 మిలియన్ టన్నులను భారత్ ఎగుమతి చేసిందని థాయ్‌లాండ్ బియ్యం ఎగుమతుల సంఘం వెల్లడించింది. థాయ్‌లాండ్ 9.8 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయగలిగిందని తెలిపింది. 2015లో బియ్యం ఎగుమతుల్లో ప్రపంచంలోనే భారత్ మొదటిస్థానంలో నిలవగా, థాయ్‌లాండ్ రెండు, వియత్నాం మూడో స్థానంలో ఉన్నాయి. దిగుమతుల్లో చైనా ప్రథమ స్థానంలో ఉంది.

**✠ 'లక్ష మంది యువతకు నైపుణ్య ప్రభుత్వ శిక్షణ:**

మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చే విధంగా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ యశస్వీ అకాడెమీతో ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలో నైపుణ్యం ఉన్న వారి సంఖ్య పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, ఆ దిశగా యువత, యాజమాన్యాలకు ప్రేరణ కలిగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆ శాఖ మంత్రి తెలిపారు. యువతకు ఇదెంతో ప్రయోజకరమని, వారికి మెరుగైన ఉపాధి లభించడమే కాకుండా, సామర్థ్యాలను పెంపొందించుకున్న వారు వ్యవస్థాపకులుగా ఎదుగుతారని తెలిపారు.

**✠ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 20 స్మార్ట్ సిటీలు:**

కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయబోయే 20 స్మార్ట్ సిటీలను ప్రకటించింది. అవి: భువనేశ్వర్ (ఒడిశా), పుణె (మహారాష్ట్ర), జయపుర (రాజస్థాన్), సూరత్ (గుజరాత్), కోచి (కేరళ), జబల్‌పూర్ (మధ్యప్రదేశ్), న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్, విశాఖపట్టణం (ఆంధ్రప్రదేశ్), కాకినాడ (ఆంధ్రప్రదేశ్), షోలాపూర్ (మహారాష్ట్ర), కోయంబత్తూర్ (తమిళనాడు), బెళగావి (కర్ణాటక), దావణగెరె (కర్ణాటక), అహ్మదాబాద్ (గుజరాత్), గువహటి (అస్సాం), చెన్నై (తమిళనాడు), లూథియానా (పంజాబ్), భోపాల్ (మధ్యప్రదేశ్), ఇండోర్ (మధ్యప్రదేశ్). ✸

## నాసిక్



'నాసిక్' అను ప్రాంతం మహారాష్ట్రలో ఉంది. ఇది వాయువ్య భాగంలో పశ్చిమ కనుమల పాద ప్రాంతం వద్ద కలదు. ఇది దక్కన్ పీఠభూమికి చివరన కలదు. ఇది భారత దేశంలో అత్యంత జనాభా కలిగిన 14వ నగరంగా, రాష్ట్రంలో 3వ పెద్ద నగరంగా ఉంది. నాసిక్ అధికార భాష మరాఠి మరియు సంస్కృతం కొంత వరకు వాడుకలో ఉంది.

ఈ ప్రాంతంలోని ప్రధాన నదైన గోదావరి బ్రహ్మగిరి కొండలకు 24 కి॥మీ. దూరంలో పుట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుంది. దీంతోపాటు వైతరణి, గిరానా, కశ్యాపి మరియు ధరన నదులు కూడా ఉన్నాయి. ఇక్కడి నేలలు అగ్ని పర్వత శిలల లావాతో ఏర్పడిన బస్సాల్ట్‌తో ఏర్పడింది. ఇట్టి నేలలు బూడిద, నలుపు, ఎరుపు మరియు గులాబి రంగులో ఉంటాయి. ఇట్టి నేలలు వ్యవసాయానికి అనుకూలయోగ్యంగా ఉండటంతో విస్తృతంగా పంటలను పండిస్తున్నారు. అధికార అంచనాల ప్రకారం 1,53,000 హెక్టార్ల భూమిలో 8,64,000 హెక్టార్ల భూమిలో సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌కు 6,63,200 హెక్టార్లు, రబీకి 1,36,500 హెక్టార్ల భూమిలో విస్తృతంగా సాగు చేస్తున్నారు. ఈ నేలలలో ద్రాక్ష, చెరకు, జొన్న, పత్తి, అరటి, మిరప, గోధుమ, వరి, దానిమ్మ తోట పంటలను పండిస్తున్నారు. అదేవిధంగా ఉల్లి, వంకాయ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమాటో, దోసకాయ, క్యారట్, ఆలుగడ్డ మరియు కొత్తిమీర కూరగాయలను పండిస్తున్నారు. ఇక్కడి ద్రాక్ష పండ్ల సాగు చాలా పేరెన్నికగన్నది. 1925 నుండి టేబుల్ ద్రాక్ష పండ్లను సాగుచేసి వాటి ఉత్పత్తులను యూరప్, తూర్పు మరియు మధ్య ఆసియాలోని ప్రాంతాలకు ఎగుమతులను చేస్తూ అధిక ఆదాయంను పొందుతుంది. ముఖ్యంగా నాసిక్ సమీపంలోని ఓజర్ ప్రాంతంలో ద్రాక్ష ఉత్పత్తి ఎక్కువగా ఉంది. తద్వారా ద్రాక్షా పండ్ల ఉత్పత్తికి ఈ ప్రాంతం పేరుపొందింది.

పశ్చిమ కనుమలు ఎక్కువగా ఉండటంతో విస్తృతంగా అటవీ సంపదను కలిగి ఉంది. ఇక్కడ 3,40,000 హెక్టార్ల భూమి అటవీ సంపదతో నిండి ఉంది. సుర్గణ, కల్‌వాన్, పేట్, డిండోరి, నాసిక్ మరియు ఇగట్‌పూరీలు తాలుకాలు అటవీ ప్రాంతం కలిగి ఉన్నాయి. ముఖ్యంగా ఇక్కడ విస్తృతంగా పొదలు, పెద్దపెద్ద చెట్లు, వెదురు కలప లభిస్తుంది.

ఈ ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలు గంగోత్రి, కాయన్ మ్యూజియంలు, మరియు దుర్గావాడి జలపాతం కలవు. ఇవి ఎంతో మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. మతపరమైన ఆధ్యాత్మిక కేంద్రాలైన త్రయంబకేశ్వరం, తపోవన్, పంచవతిలు కలవు. నాసిక్ ప్రాంతంలో మహా కుంభమేళ కార్యక్రమం జరపటంతో లక్షలాది మంది పర్యాటకులు విస్తృతంగా వస్తారు. తద్వారా పర్యాటకులకు తాత్కాలికంగా పలు రకాల సేవలను అందిస్తూ ప్రజలు ఉపాధులను పొందుతారు.

ఈ ప్రాంతంలో వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. అవి: ఎయిర్‌క్రాఫ్టులు తయారీ ప్లాంట్లు, ప్రెస్, టెక్స్‌టైల్స్, కార్పెట్ తయారీ పరిశ్రమలు, చక్కెర తయారీ కర్మాగాలు, వైన్ ఇండస్ట్రీలు ఉన్నాయి. భారతదేశంలో 93 ఆల్కహాల్ తయారీ కేంద్రాలుండగా, వాటిలో 40 వరకు నాసిక్ ప్రాంతంలోనే ఉన్నాయి. వీటి వలన చాలా మందికి ఉపాధిని పొందుతున్నారు.

చివరగా ఇట్టి ప్రాంతం భారతదేశ సంస్కృతి వారసత్వంనకు సంపదగా, సహజ వనరులతో తూల తూగుతూ వ్యవసాయ మరియు అనుబంధ పరిశ్రమలు, మతపరమైన పుణ్యక్షేత్రాలు, విడిదిలతో పర్యాటకులను ఆకర్షిస్తూ అధిక ఆదాయంను పొందుతుంది. ✸



## కోరగ ఆదిమ తెగలు



'కోరగ ఆదిమ తెగ' కేరళలోని 5 ఆదిమ తెగల సమూహాలలో ఒక్కటి. ఈ ఆదిమ తెగ కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాలలో మరియు కేరళలోని కాసరగోడ్, మంజ్రేశ్వర్ బ్లాక్‌లలోని 43 ప్రదేశాలలో వీరు విస్తరించి ఉన్నారు.

ఈ ఆదిమ తెగ పుట్టుక పట్ల రచయితలకు వివిధ అభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా కోరగ అనుపదం నుండి కోరగ ఆదిమ తెగ ఏర్పడింది. దీని అర్థం సూర్యుడు. ఈ తెగ ప్రజలు తమకంటు ప్రత్యేకమైన ద్రావిడ భాష ఉంది. ఇది తుళువ, కన్నడ, మలయాళం భాషలతో కూడినది.

ఈ తెగప్రజలకు నాయకుడిగా గురుకల వ్యవహరిస్తారు. ఇతను తెగ ప్రజలకు సంబంధించిన మతపరమైన, సామాజికపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తుంటాడు. ఇట్టి తెగ అంతర్వివాహమును పాటిస్తారు. ముఖ్యంగా చప్ప కోరగ, కుంద కోరగ తెగల మధ్య అంతర్వివాహంను, ఏకభార్య విధానమును పాటిస్తున్నారు. వీరు అంటరానివారిగా ఉండటంతో చప్ప కోరగ తెగ కొంత మంది గిరిజనులు క్రైస్తవ మతంను కూడా స్వీకరించారు.

ఈ తెగప్రజలు నేటికి కూడా అడవులలో నివసిస్తూ వివిధ జీవనోపాధులను పొందుతున్నారు. ముఖ్యంగా వీరు వ్యవసాయం చేయటం, బుట్టలు అల్లటం, వ్యవసాయ కూలీలుగా పనిచేయటం, రాళ్ళను పగలకొట్టడం, బీడీలు చుట్టడం, దినసరివేతన కూలీలుగా పనిచేస్తున్నారు. అంతేగాకుండా 70% ఈ తెగ ప్రజలు అల్లికల జీవనోపాధిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్ బుట్టలు మార్కెట్‌లోకి రావడంతో వీరి ఉపాధిపై కొంతవరకు ప్రభావం ఏర్పడింది.

ఈ తెగ, వారి సంపాదనలో ఆల్కహాల్, మత్తుపానియాలకు అధికంగా ఖర్చుచేస్తారు. వీరు తగిన పోషక ఆహారంను తీసుకోకపోవడంతో అనారోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. వీరు అన్నం, పశుమాంసం, పందిమాంసం, పప్పుధాన్యాలు, కూరగాయలను ఆహారం తీసుకుంటారు. అయినప్పటికీ ఈ తెగ ప్రజలకు పోషకాహార లోపం ఎక్కువగా కనబడుతుంది.

ఈ తెగ ప్రజలకు భారత ప్రభుత్వం సహకారంతో వివిధ రకాలైన పథకాలను అందిస్తుంది. తద్వారా వీరి ఆరోగ్యస్థితిగతులు మెరుగవటం, డెయిరీ పనులు, వ్యవసాయ పనులను చేయటం, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలను చేపడుతున్నారు. వీరి జీవన స్థితిగతులలో మార్పు వస్తున్నాయి.

ఆదిమ తెగల అభివృద్ధికై ట్రైబల్ సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తున్నప్పటికీ గిరిజన తెగల జీవితాలపై మార్పు లేదు. ముఖ్యంగా ఈ ఆదిమ తెగలు సఫాయి కార్మికులుగా, వ్యవసాయ కూలీలుగా, దినసరివేతన కూలీలుగానే పనిచేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం, పౌరసమాజం వారు ఈ ఆదిమ తెగలను పేదరికం బారినుండి రక్షించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ✸

# ఉపాధి నిరంతరాయత !

*యువజన దినోత్సవ శుభాకాంక్షలు! పొంగల్ శుభాకాంక్షలు! మకర సంక్రాంతి శుభాకాంక్షలు! గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు!*

తాజాగా, పి.వి. నరసింహారావు సంస్కరణల రూపకర్త అని రాష్ట్రపతి ప్రణబ్ తన పుస్తకంలో మరోసారి స్పష్టం చేశారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఆయన ఈ క్రింది ముఖ్యవిషయాలను పేర్కొన్నారు –

* డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియాలు వేగంగా పురోగమిస్తున్నాయి.

* జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్ 2022 నాటికి 30 కోట్ల మంది యువకులకు ఆసరాగా నిలిచే అవకాశముంది.

*** మరింత వృద్ధి రేటు (7.3% +)ను సాధించే దిశగా మనం మన స్థానాన్ని సుస్థిరపరచుకుంటున్నాం. దీని వల్ల వచ్చే పది, పదిహేనేళ్లలో పేదరికాన్ని నిర్మూలించవచ్చు.**

* నిర్ణయాలు తీసుకోవడంలో ఇతరుల అభిప్రాయాలకు చోటివ్వడం, సహకారం, ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయడం అన్న వాటిని సాధించడం కోసం కృషి చేయాలి.

* దేశ ప్రజలందరికీ ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఉత్పాదకతా పరమైన జీవితాన్ని జీవించే హక్కు ఉంది.

* విద్య యొక్క లక్ష్యం చారిత్రాత్మక పరిస్థితులతో, ప్రకృతి విలయాలతో పోరాడే ఒక స్వేచ్ఛాయుత, సృజనాత్మక మానవుణ్ని సృష్టించడం కావాలి.

* ముందుకు పురోగమిద్దాం.

ప్రస్తుతం మనం ఒక ఉపాధి నిరంతరాయత పరంపరను చూస్తున్నాం – తాత్కాలిక వేతన ఉపాధి, స్వయం ఉపాధి (వ్యక్తిగత, కుటుంబ, చిన్న బృందాలు), సూక్ష్మ వ్యాపారాలు, సమిష్టి వ్యాపారాలు, వేతన ఉపాధి మరియు ఔత్సాహిక వ్యాపారాలు. ఈ ఉపాధి పొలాల్లో (వ్యవసాయం, పళ్లతోటల పెంపకం, పాడి పరిశ్రమ, పశుపోషణ, చేపలపెంపకం, అటవీకరణ) కావచ్చు, పొలాలకు బయట కావచ్చు, వ్యవసాయేతర ఉత్పత్తి కావచ్చు, సేవలు కావచ్చు. వీరిలో కొందరు తమ వంశపారం పర్యంగా వచ్చే విజ్ఞానాన్ని, నైపుణ్యాలను పొందారు. కొందరు పనిలో భాగంగా వాటిని పొందారు. కొందరు తమకై తామే అప్రెంటీస్‌లుగా శిక్షణ పొందితే కొందరు ఏదైనా బృందంలో చేరి ఒక బృంద సభ్యునిగా ఉండిపోయారు. మరికొందరు వారంతట వారే స్వయం ఉపాధి/వేతన ఉపాధి ఉద్యోగులుగా ఉన్నారు.

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు MGNREGS కింద ప్రతి ఏడాది ఒక కుటుంబానికి 100–150 పని దినాల తాత్కాలిక వేతన ఉపాధిని కల్పిస్తోంది. అలాగే ప్రభుత్వం యువతకు 90–120 రోజుల పాటు నైపుణ్యాలలో శిక్షణను ఇస్తూ వారికి ఏదో ఒక ఉపాధి లభించేలా చూస్తోంది. అయితే ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతున్న వాళ్లు, భవిష్యత్తులో స్వయం ఉపాధిని చేపట్టబోయే వాళ్లకు మాత్రం చాలా తక్కువగా సహాయం లభిస్తోంది. ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాల్సి ఉంది.

భారతదేశం వ్యాపార దేశం. దేశంలోని ఎక్కువ మంది స్వయం ఉపాధి లేదా/మరియు అసంఘటిత రంగంలో చిన్నచిన్న బృందాలుగా ఉపాధి పొందుతున్నారు. ఈ వైవిధ్యం చాలా ఎక్కువగా, బహుశా వేలల్లో ఉండొచ్చు. వాటిలోని భేదాలు స్థలానుగుణంగా, కాలానుగుణంగా ప్రత్యేకమైనవి. అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నవారు (వ్యక్తిగతంగా లేదా కుటుంబపరంగా లేదా ఒక ప్రత్యేక బృందంగా) పలురకాల వ్యాపార కార్యక్రమాలు చేపడుతున్నారు. అవి కాలానుగుణంగా, సమయానుగుణంగా మారుతుంటాయి. ఏటా సుమారు 10 మిలియన్ల మంది కొత్తవారు ఈ కార్మికశక్తిలో వచ్చి చేరుతున్నారు. ప్రస్తుతం ఉన్నవారు, కొత్తవారికి కూడా విజ్ఞానం, మరిన్ని నైపుణ్యాలు, మరిన్ని ఉపకరణాలు, లేదా వాటిలో మెరుగుదల, మరిన్ని రుణాలు, మరిన్ని వనరులు, ప్రణాళికలు, ఉత్పాదకాలు, మరిన్ని సేవలు, ముడిపదార్థాల వనరులు, విలువ గొలుసు ఖాళీల పూరింపు కార్యక్రమాలు, మార్కెటింగ్, మరింత సమిష్టీకరణ, ఖర్చులు తగ్గించుకునే ఉపకరణాలు మొదలైనవి అవసరం.

NRLM, NULM ఈ భారీ అజెండా బాధ్యతను నిర్వర్తించగలవా? ప్రస్తుతం RSETIలు ఈ భారీ అవసరాలను తీర్చలేకపోతున్నాయి. అవి ఆ అవసరాలను తీర్చే విధంగా అభివృద్ధి చెందుతాయా? మనం మన భాగస్వాముల క్లస్టర్లను ఎంపిక చేసుకుని/దత్తత తీసుకుని వాటిపై పని చేయగలమా? NDDBని తన ప్రయత్నాలను మరింత పెంచమని కోరగలమా? కార్పొరేట్లు కూడా దీనిలో పాలు పంచుకునేలా వారిని అభ్యర్థించగలమా? మనం పూర్తిస్థాయి కమ్యూనిటీ ఉపాధి విశ్వవిద్యాలయాలను నెలకొల్పు కొనగలమా? మనం పూర్తిస్థాయి ఛానెళ్లను ఏర్పాటు చేసుకోగలమా? సమగ్ర సామర్థ్య నిర్మాణ వ్యవస్థను పెంపొందించుకోగలమా?

మనం ప్రతి 1500–3000 కుటుంబాలకు ఒక ఇంటిగ్రేటర్–ఫెసిలిటేటర్‌ను, ప్రతి 100–200 కుటుంబాలకు ఒక అనిమేటర్‌ను, ప్రతి 100–200 కుటుంబాలకు ఒక ట్రైనర్/ప్లానర్‌ను, ప్రతి 50–100 కుటుంబాలకు ఒక అదనపు వృత్తినిపుణుణ్ని – ఇలా స్వయం ఉపాధికి, ఉపాధి నిరంతరాయత అజెండాకు అంకితమైన సిబ్బందిని ఏర్పాటు చేయగలమా? ఒక స్వయం ఉపాధి, స్వయం సహాయక ఉద్యమాన్ని నిర్మించగలమా? జాతీయస్థాయిలో వివిధ అంశాలపై పని చేసే స్వయం ఉపాధి నాయకత్వాన్ని తయారు చేసుకోగలమా?

**జి. మురళీధర్**



**జనవరి 1, గ్లోబల్ ఫ్యామిలీ డే**



**జనవరి 6, వరల్డ్ డే ఫర్ వార్ ఆర్ఫన్స్**

## సొంత ఇంటిని నిర్మించుకోవాలనుకుంటున్నాను...



**మీ గురించి మరియు మీ కుటుంబం వివరాలు తెలపండి?**

నా పేరు జొన్నలగడ్డ నాగాచారి, వయస్సు 42 సం॥రాలు. నేను బి.సి వర్గానికి చెందినవాడిని. నేను 7వ తరగతి వరకు చదువుకున్నాను. ప్రస్తుతం నేను, నా భార్య, కూతురితో కలిసి మరిపెడ గ్రామం మరియు మండలం, వరంగల్ జిల్లాలో నివసిస్తున్నాను. మా సొంత గ్రామం ముకుందాపురం, ఇల్లందు మండలం, ఖమ్మం జిల్లా. మా గ్రామంలో ఉపాధి లభించకపోవడంతో మా కుటుంబంతో కలిసి మరిపెడకు వలస వచ్చాను.

**మీరేమి పనిచేస్తున్నారు?**

నేను ఈ గ్రామంలో 2009 సం॥రం నుండి వడ్రంగి పనిని చేస్తూ ఉపాధిని పొందుతున్నాను. నా పనిలో ముఖ్యంగా వినియోగదారుల ఆర్డర్లపై ఫర్నీచర్లను, రైతుల యొక్క వ్యవసాయ పనిముట్లు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన కలప పనిని చేస్తుంటాను. నేను ఈ గ్రామంలో ఒక షాపుని అద్దెకు తీసుకొని అందులో ఈ పని చేస్తుంటాను. ప్రతిరోజు ఉ॥10గం.ల నుండి రా॥7గం.ల వరకు పనిచేస్తాను. ఒకవేళ పని అధికంగా ఉన్నట్లయితే ఎక్కువ సమయం వరకు షాపును పనిచేస్తుంటాను. తద్వారా రోజుకు రూ.300లు సంపాదిస్తాను. నా భార్య అంగన్‌వాడీ టీచర్‌గా గత 10 సంవత్సరాల నుండి ఈ గ్రామంలో పనిచేస్తుండటంతో నేను ఆర్థికంగా నిలద్రొక్కుకోగల్గుతున్నాను.

**మీరు గతంలో ఏం పని చేసేవారు?**

నేను వడ్రంగి షాపులో కూలీగా నా కెరీర్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత పనిని బాగా నేర్చుకొని మా గ్రామంలోనే సొంతంగా షాపును ఏర్పాటు చేశాను. కానీ అక్కడ పని తక్కువగా లభించటం, రోజుకు రూ.150లు సంపాదించేవాడిని. కానీ, అట్టి సంపాదనతో నా కుటుంబం మనుగడం సాధించడం కష్టంగా ఉండేది. అందుకోసం ఉపాధి కోసం వేరే గ్రామానికి వలస వెళ్ళాను. అనంతరం ఈ గ్రామంలో బాగా ఉపాధిని పొందటం, అంతేగాకుండా ఇతరులకు కూడా ఉపాధిని కల్పించ గలుగుతున్నాను.

**మీ పనికి సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలేమి?**

మా షాపుకు కిరాయి ఎక్కువ మొత్తంలో ఉండటం, కూతురు చదువుకి ఎక్కువ ఖర్చు అవుతుంది. దీనికి కారణం, పనికి తగినంత కలప లభించక పోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాను.

**మీకు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి చేకూరిందా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో ఈ గ్రామంలో సొంత ఇంటిని నిర్మించుకోవటం మరియు నా కూతురికి నాణ్యమైన విద్యను అందించి మంచి సంబంధం చూసి వివాహం చేయాలనుకుంటున్నాను. ✸



## పిల్లలకు ఉన్నత విద్యను అందించలేకపోయాను...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు పి. మంగతాయారు, వయస్సు 45 సం॥రాలు. నేను 3వ తరగతి వరకు చదువుకున్నాను. నా 20 సం॥రాల క్రితమే క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. నా భర్త ఉన్న సమయంలో నేను కొత్తూరు గ్రామం, సంత కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లాలో నివసిస్తున్నాను. ఎప్పుడైతే నా భర్త చనిపోయిన తరువాత మా తల్లిదండ్రుల స్వగ్రామమైన బాలెపల్లిలో నా పిల్లలతోపాటు నివసిస్తున్నాను. ఇది వీరవాసరం మండలం, పశ్చిమగోదావరి జిల్లాలో ఉంటుంది.

నాకు ఇద్దరు పిల్లలు (కూతురు, కొడుకు). వీరిలో కూతురు 10వ తరగతి వరకు చదివిన తరువాత ఆమెకు వివాహం చేశాను. కొడుకు ఇంటర్మీడియట్ వరకు చదివి, పెనుగొండలో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అతనికి నెలకు రూ.12,000 జీతంగా పొందుతున్నాడు.

**మీరు ఏం పనిచేస్తారు?**

నేను మా కులవృత్తి(బట్టలు ఉతకడం)ని చేస్తుంటాను. వీటితో పాటు వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయ కూలీగా, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు కూడా వెళ్తుంటాను.

**మీ భర్త చనిపోయిన తరువాత మీ పిల్లలను ఎలా పోషించారు?**

నా భర్త చనిపోయిన తరువాత నేను మా పుట్టింటికి రావడంతో, నా తల్లిదండ్రులు మరియు అన్నదమ్ములు నా పిల్లల పెంపకంలో సహకరించారు. కొన్నాళ్ళ తరువాత మా పుట్టింటి ప్రక్కనే ఒక ఇల్లును కట్టుకొని అందులో నివసించడం మొదలు పెట్టాను.

**మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

మా తల్లిదండ్రుల కుటుంబం దగ్గరగా ఉండుట వలన సమస్యలు తక్కువగా ఉన్నప్పటికీ, నా సంపాదనతో పిల్లలను పెద్ద చదువులు చదివించలేక పోయాను. దాని గురించి నేను బాధపడుతుంటాను.

**మీ భర్త నుండి ఏమైనా ఆస్తులను పొందారా?**

నా భర్త చనిపోయిన తరువాత మా అత్తింటి వారి దగ్గర నుండి నాకు 0.60 సెంట్ల భూమిని పొందాను.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

ప్రభుత్వం నుండి నేను వితంతువు పింఛను కింద నెలకు రూ.1000లు పొందుతున్నాము. వీటితోపాటు రేషన్ కార్డు, ఉపాధి జాబ్‌కార్డు, ఆధార్‌కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నా కుమారుడు మంచి ఉద్యోగం పొంది, ఉన్నత స్థాయికి ఎదగాలనుకుంటున్నాను. అదేవిధంగా మంచి సంబంధం చూసి వివాహం చేయాలనుకుంటున్నాను. ✸

## కమ్యూనిటీ లీడర్ సంభాషణ

### సాధికారత పొందాలి...

**మీ గురించి చెప్పండి?**



నాపేరు బి. హైమావతి, వయస్సు 45 సం॥రాలు. నేను 5వ తరగతి వరకు చదువుకున్నాను. నా స్వగ్రామం మరియు మండలం భామిని, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నా కుటుంబంలో నేను, నా భర్త మరియు ఇద్దరు కుమార్తెలు. నా పెద్ద కుమార్తె వివాహం జరిపించిన కొంతకాలం తరువాత అనారోగ్యంతో చనిపోయింది. మిగతా ఇద్దరు కుమార్తెలు చదువుతున్నారు. నా భర్త కళాసి (హమాలి) పనికి వెళ్తుంటాడు మరియు వ్యవసాయ పంటలు కాలంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తాడు.

**మీరు ఏం పనిచేస్తారు?**

నేను భామిని మండల మహిళా సమాఖ్య (MMS)కు అధ్యక్షురాలుగా గత సంవత్సరం నుండి పనిచేస్తున్నాను. దీంతోపాటు నా కుటుంబ పోషణకు సంతలో బట్టల వ్యాపారం మరియు గ్రామంలో పుట్టగొడుగులు పెంపకం కూడా చేస్తుంటాను.

**మీ బాధ్యతలు చెప్పండి?**

నా బాధ్యతలు: MMSలో నేను నెలకు రెండు సార్లు కార్యనిర్వాహక (EC) కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తాను. ప్రతినెల MMS సిబ్బంది సమీక్ష సమావేశం ఏర్పాటు చేయుట, జిల్లా సమాఖ్య సమావేశానికి మరియు గిరిజన సమాఖ్య సమావేశానికి హాజరవుతుంటాను. సమావేశంలో MMS ఏజెండా తయారు చేయుట, విషయాలను చర్చించుటలో పాల్గొంటాను. సభ్యులందరి ఆమోదంతో నిర్ణయాలు తీసుకుంటాను. కమిటీ సభ్యులతో పాటు గ్రామ సంఘాల(VOలు)ను రుణాలను వసూలు చేస్తుంటాము. మరియు MMSకు సంబంధించిన లావాదేవీలపై సంతకాలు చేస్తుంటాను.

**మీరు MMSకు అధ్యక్షురాలిగా ఎలా ఎన్నికయ్యారు?**

నేను భామిని MMSకు అధ్యక్షురాలిగా ఎన్నిక కావడానికి ముందు, నేను భామిని VO కు 3 సం॥రాలు ప్రతినిధిగా ఉంటూ, MMS సమావేశాలకు హాజరయ్యేదానిని. MMS ప్రతి సంవత్సరం EC జనరల్ బాడీ (GB)సభ్యుల ఎన్నికలను నిర్వహిస్తుంది. 2015 సం॥రంలో EC సభ్యులు నాపనిని గుర్తించి వారు అధ్యక్షురాలిగా ఎంపిక చేశారు.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లును పొందాను. మరియు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఉపాధిహామీ కార్డులను పొందాను. వీటితోపాటు DRDA నుండి టైలరింగ్ మిషన్ పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో మా MMSలో ప్రతి సభ్యురాలు ప్రభుత్వ పథకాలు సక్రమంగా వినియోగించుకొవాలి మరియు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత చెందేటట్లు కృషిచేయాలనుకుంటున్నాను. ✸

## కమ్యూనిటీ వర్కర్ సంభాషణ

### డిగ్రీని పూర్తిచేయాలి...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు ఎల్. నాగలక్ష్మీ, వయస్సు 30 సం॥రాలు. నేను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను. మా స్వగ్రామం చిందడ్డగల్లు, నక్కపల్లి మండలం, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నా భర్త వడ్రంగి పనిచేస్తారు. మాకు కొడుకు, కూతురు ఉన్నారు. నా పిల్లలు ఇద్దరు మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.

**మీరు ఏమి పనిచేస్తున్నారు?**

నేను విశాఖపట్టణం జిల్లా, పాయకరావుపేట మండల మహిళా సమాఖ్య (MMS)లో అకౌంటెంట్‌గా 2008 సం॥రం నుండి పనిచేస్తున్నాను. నెలకు రూ.6500/-లు జీతంగా పొందుతున్నాను.

**మీ ఉద్యోగ నేపథ్యం చెప్పండి?**

నేను MMS ఖాతాలు మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పనులు చూస్తాను. అలాగే MMS రికార్డులు అనగా క్యాష్‌బుక్, ఓచర్లు, మీటింగ్ మినిట్స్, రిసీప్ట్‌లు మరియు పేమెంట్లు మొ.వి. నిర్వహిస్తాను. MMS అత్యవసర సమావేశమైనప్పుడు సభ్యులకు ఫోన్ ద్వారా లేదా ఉత్తరం ద్వారా సమాచారం పంపించడం జరుగుతుంది. 3 నెలలకు ఒకసారి జిల్లా అభివృద్ధి సంస్థ, విశాఖపట్టణంకు MMS రికార్డుల తనిఖీ కొరకు హాజరవుతాను. MMS పనులలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (APM)కి సహాయం చేస్తాను. అనగా ఆన్‌లైన్ రిపోర్ట్‌లు రోజువారీ MISలు, బ్యాంకు ఖాతా పనులను చూస్తుంటాను.

**మీ ఉద్యోగానికి సంబంధించిన ఏమైనా శిక్షణలు తీసుకున్నారా?**

నేను MMS ఖాతాలు మరియు కంప్యూటర్ ఎడ్యుకేషన్‌పై తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళరేవు గోదావరి మహా సమాఖ్యలో రెండు విడతలుగా రెండు వారాలపాటు శిక్షణ పొందాను. అలాగే ఆన్‌లైన్ ఉపయోగం మీద కూడా శిక్షణ పొందాను. ఈ శిక్షణలు మాకు ఎంతగానో ఉపయోగ పడ్డాయి.

**మీరేమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

ఇప్పటి వరకు నాకు పనిలో భాగంగా ఎలాంటి ఇబ్బందులు రాలేవు. కానీ వ్యక్తిగతంగా గతంలో నాభర్త ఆరోగ్యం బాగాలేక పనిలోకి వెళ్ళనప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాను.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి ఇందిరమ్మ పథకం కింద ఇల్లును మరియు మరుగుదొడ్డిని నిర్మించుకున్నాను. వీటితోపాటు రేషన్ కార్డు, ఓటర్‌కార్డు మరియు ఆధార్‌కార్డులను పొందాను.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను నా డిగ్రీని పూర్తి చేయాలనుకుంటున్నాను. అలాగే నా పిల్లలకు మంచి విద్యను అందించాలనుకుంటున్నాను. ✸

అభివృద్ధి కార్యకర్త సంభాషణ

## సంఘాలను బలోపేతం చేయాలనుకుంటున్నాను...

**మీ గురించి చెప్పండి?**



నాపేరు పి. అరుణజ్యోతి, వయస్సు 41 సం॥రాలు. నేను 10వ తరగతి చదువుకుంటున్నారు. మా స్వగ్రామం కొత్తూరు, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నా కుటుంబంలో నేను, నాభర్త మరియు కొడుకు ఉంటాము. నాభర్త కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొడుకు విశాఖపట్టణంలో డిగ్రీ చదువుతున్నాడు.

**ప్రస్తుతం మీరు ఎక్కడ పనిచేస్తున్నారు? అభివృద్ధి రంగంలోకి మీరు ఎలా వచ్చారు?**

ప్రస్తుతం నేను శ్రీకాకుళం జిల్లా, భామిని మండలం మహిళా సమాఖ్య (MMS)కి క్లస్టర్ కో-ఆర్డినేటర్(CC)గా పనిచేస్తున్నాను. నెలకు రూ.9000/-లు జీతంగా పొందుతున్నాను. నేను 1999 సం॥రంలో రాజరాజేశ్వరి స్వయం సహాయక సంఘం(SHG)లో సభ్యురాలిగా ఉన్నప్పుడు, నేను చదువుకోవడంతో రెగ్యులర్‌గా సమావేశాలు ఏర్పాటు చేయుట, మినిట్స్‌బుక్ రాయడం వంటి పనులు చేసేదానిని. ఆ తరువాత మా గ్రామపంచాయతీ నా పనిని గుర్తించి కమ్యూనిటీ వాలంటీర్(CV)గా ఎంపిక చేసింది. అప్పటి నుండి అభివృద్ధి రంగంలో పనిచేయడం మొదలు పెట్టాను.

**మీ పని నేపథ్యం గూర్చి చెప్పండి?**

నేను CCగా భామిని మండలంలో 5 గ్రామపంచాయతీల పరిధిలో పనిచేస్తున్నాను. ఈ 5 పంచాయతీలలో 7 గామ సంఘాలకు (VOలు) చెందిన 157 SHGలు ఉన్నాయి. అందులో 2 VOలు, 52 SHGలు గిరిజన తెగకు చెందినవి.

నేను ప్రతి నెల అన్ని VOల సమావేశాలకు హాజరవుతాను. MMS సమావేశానికి మరియు VO అసిస్టెంట్ (VOA)ల సమీక్ష సమావేశానికి హాజరవుతాను. కొన్ని సార్లు నెలలో ప్రాజెక్టు సమీక్ష సమావేశాలకు కూడా హాజరవుతాను. సామాజిక పెట్టుబడి నిధి (CIF) మరియు స్త్రీనిధి మరియు బ్యాంక్ లింకేజీ వసూళ్ళు కూడా నా పనిలో భాగం. అభయహస్తం ఇన్సూరెన్స్ చేయించుట మరియు ఇప్పించడం చేస్తాను. అలాగే అభయహస్తం ద్వారా విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇప్పించడం చేస్తాను. VOAల క్లస్టర్ పరిధిలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. మరియు VOAల హాజరుకాని లేదా లేని సమయంలో మొబైల్ బుక్‌కీపింగ్ కూడా చేస్తాను. సభ్యులు CIF కింద ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడి పెట్టేట్లు ప్రేరణ కల్పించుట, VOల ద్వారా జరుగుతున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలలో పుట్టగొడుగులు పెంపకం వంటి వాటిని పర్యవేక్షణ చేయుట, మరియు SHGల వ్యక్తిగత ఖాతాలను తెరుచుట వంటివి చేస్తాను.

ఇవేకాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని కార్యక్రమాలలో నా క్లస్టర్ పరిధిలో బాధ్యత వహిస్తాను. నా క్లస్టర్‌కు సంబంధించిన అన్ని నివేదికలు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(APM) ద్వారా ప్రాజెక్టులు సమర్పిస్తాను. రోజువారీ VOల రిపోర్టులను ఆన్‌లైన్‌లో ప్రాజెక్టుకు సమర్పిస్తాను. మరియు కొంతమందిని శిక్షణాభివృద్ధిలో భాగంగా ఎంపికచేసి శిక్షణకు శ్రీకాకుళం పంపిస్తుంటాను.

**మీరు CCగా పనిచేయక ముందు ఎక్కడ పనిచేశారు?**

నేను CAగా పనిచేస్తున్నప్పుడు జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ (DRDA) వారు సర్వీస్ ఏరియా కో-ఆర్డినేటర్ (SAC)గా నియమించారు. దానికి గాను నేను రూ.500లు జీతంగా పొందేదానిని. 2002లో నన్ను DRDA నుండి వెలుగు ప్రాజెక్టుకు మార్చారు. అందులో నన్ను కమ్యూనిటీ ఫెసిలిటేటర్ (CF)గా ఎంపిక చేశారు. తరువాత నన్ను కమ్యూనిటీ వాలంటీర్(CV)గా మార్చిన తరువాత కొద్దికాలం పనిచేశాను. ఆ తరువాత గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP)లో CCగా ఎంపిక చేశారు.

**మీ ఉద్యోగ నిర్వహణలో పాల్గొన్న శిక్షణలను గూర్చి చెప్పండి?**

నేను సర్వీస్ ఏరియా కో-ఆర్డినేటర్ (SAC)గా పనిచేస్తున్నప్పుడు SHGలపై మరియు బ్యాంక్ లింకేజీలపై 10 రోజుల శిక్షణను DRDA ద్వారా శ్రీకాకుళంలో పొందాను. CFగా ఉన్నప్పుడు టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ డెవెలప్‌మెంట్ సెంటర్ (TTDC), ఎచ్చెర్ల, శ్రీకాకుళంలో SHG, VO, CIFలపై 5 రోజుల శిక్షణ పొందాను. తరువాత CCగా మొబైల్ బుక్‌కీపింగ్, ఆన్‌లైన్ రిపోర్ట్ ఇంటర్‌నెట్ మరియు కంప్యూటర్‌పై రెండు విడతలలో ITDA సీతంపేటలో శిక్షణ పొందాను.

**మీ పనిలో భాగంగా ఏమైన సమస్యలను ఎదుర్కొన్నారా?**

ముఖ్యంగా రుణం వసూలు చేయుటకు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు పురుషులు మద్యం సేవించి వచ్చి గొడవలు చేస్తారు. అలాగే నేను గిరిజన గ్రామాలకు సాయంత్రం సమయంలో సందర్శించినప్పుడు కొండపై నుండి క్రిందకు దిగడం కొంచెం కష్టంగా ఉంటుంది. అలాగే నా వ్యక్తిగత జీవితం మరియు సమాజంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నప్పుడు రెండింటిని బేరీజు చేసుకోలేకపోతున్నాను. దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను.

**మీ ప్రాజెక్టు నుండి ఏమైనా గుర్తింపు పొందారా?**

నేను 2012 సం॥రంలో ఉత్తమ కమ్యూనిటీ కార్యకర్తగా సమీకృత గిరిజాభివృద్ధి సంస్థ (ITDA) సీతంపేట, శ్రీకాకుళం ద్వారా ప్రాజెక్టు ఆఫీసర్ చేతుల మీదుగా అందుకున్నాను. అలాగే కొత్తూరు పంచాయతీ ద్వారా ఉత్తమ కమ్యూనిటీ కార్యకర్తగా గుర్తింపు పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో అన్ని VOలను బలోపేతం చేయాలనుకుంటున్నాను. మరియు CIF ద్వారా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సభ్యులకు ప్రేరణ కల్పించాలనుకుంటున్నాను. తద్వారా వారి జీవనోపాధులు అభివృద్ధికి కృషి చేయాలనుకుంటున్నాను. ✸

**ఫోకస్**

# గిరిజనాభివృద్ధి

స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం మానవ, ఆర్థిక, భౌతిక వనరులను కేటాయిస్తూ తద్వారా వివిధ అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులను అమలు చేస్తోంది. గిరిజనులు, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ చట్టాలు, విధానాలు, షెడ్యూల్డ్‌లను తయారు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాల మెరుగైన నిర్వహణ కోసం భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ద్వారా ప్రముఖ 'పంచ్‌శీల్' లేదా ఐదు నియమాలను రూపొందించడం జరిగింది. గిరిజనాభివృద్ధిని పంచవర్ష ప్రణాళికల్లో ముఖ్యభాగంగా చేయడం జరిగింది. భారత ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక శాఖలు, సంస్థలను నెలకొల్పింది.



స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం మానవ, ఆర్థిక, భౌతిక వనరులను కేటాయిస్తూ తద్వారా వివిధ అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులను అమలు చేస్తోంది. గిరిజనులు, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ చట్టాలు, విధానాలు, షెడ్యూల్డ్‌లను తయారు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాల మెరుగైన నిర్వహణ కోసం భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ద్వారా ప్రముఖ 'పంచ్‌శీల్' లేదా ఐదు నియమాలను రూపొందించడం జరిగింది. గిరిజనాభివృద్ధిని పంచవర్ష ప్రణాళికల్లో ముఖ్యభాగంగా చేయడం జరిగింది. భారత ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక శాఖలు, సంస్థలను నెలకొల్పింది. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'గిరిజనాభివృద్ధి'ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది.

ప్రపంచంలో ఆఫ్రికా తర్వాత గిరిజన జనాభా ఎక్కువగా ఉన్నది భారతదేశంలోనే. గిరిజనులు షెడ్యూల్డ్ తెగల (STలు) విభాగం కిందికి వస్తారు. వారు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలతో ప్రత్యేకంగా నమోదు చేయబడతారు. లోకూర్ కమిటీ ఎస్టీలను ఎలా గుర్తించాలన్న దానికి ఐదు ప్రధానమైన అంశాలను పేర్కొంది. ఆదిమ లక్షణాలు, ప్రత్యేకమైన సంస్కృతి, సమాజంతో కలిసి పోవడానికి ఇష్టపడని వారి తీరు, భౌగోళికంగా వేరుపడి ఉండడం, వెనుకబాటుతనం. దేశంలో ఇలాంటి ప్రత్యేక జాతులు 5653 ఉండగా, 635 జాతులను గిరిజన లేదా ఆదివాసీ జాతులుగా గుర్తించారు. వారిలో కేవలం 593 జాతులను మాత్రం ఎస్టీలుగా గుర్తించారు. ఎస్టీలు ప్రధానంగా మధ్య, ఈశాన్య భారతదేశంలో ఎక్కువగా ఉన్నారు. మన దేశంలోని మొత్తం 640 జిల్లాలలో కేవలం 50 జిల్లాలలో మాత్రమే ఎస్టీలు లేరు. 49 జిల్లాలలో ఎస్టీల జనాభా 75 శాతం కన్నా ఎక్కువగా ఉంది. రాష్ట్రాలపరంగా చూస్తే మిజోరంలో వారి జనాభా ఎక్కువగా ఉంది. ఇక్కడ 94.93% ఎస్టీలున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో అతి తక్కువగా, 0.57% మంది ఎస్టీలు ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం ఎస్టీ జనాభా 10.43 కోట్లు. దేశ జనాభాలో వీరు 8.6%. గిరిజనులలో 89.97% మంది గ్రామీణ ప్రాంతాలలో, 10.03% పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నారు.

దేశంలోని ఇతర జాతులతో పోలిస్తే గిరిజన తెగలు చాలా పేదలు మరియు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. గిరిజనులు అనేక రకాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సమస్యలు ఎదుర్కొంటున్నారు. అడవుల మీద ఆధారపడిన వారి జీవనోపాధులు, వనరులు క్రమంగా కుంచించుకు పోతున్నాయి. గిరిజనులలో ఒక చోటి నుంచి మరోచోటికి తరలిపోవడం చాలా ఎక్కువ. జీవనోపాధులలో మార్పులు, వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా వీరిలో చాలా మంది తాము‌న్న చోటి నుంచి తరలిపోతున్నారు.







డ్యామ్‌ల నిర్మాణం, రహదారులు, మైనింగ్, పరిశ్రమలు, రిజర్వ్ అడవులు తదితర విధానాల కారణంగా సుమారు 55% మంది గిరిజనులు స్థానచలనం చెందుతున్నారు. పైన పేర్కొన్న కారణాల వల్ల గిరిజనులు సరైన ఆరోగ్య సేవలు, విద్యావకాశాలు, సురక్షితమైన తాగునీరు, ఆహారభద్రత, రవాణా సదుపాయాలు, కమ్యూనికేషన్ సేవలను పొందలేకపోతున్నారు.

మైదాన ప్రాంత ప్రజలు వారి నివాస ప్రాంతాలలోనికి చొచ్చుకురావడం వల్ల వారు తమ సహజ నివాస ప్రదేశాల నుంచి వేరు చేయబడుతున్నారు. దీని వల్ల వారు తమ హక్కులు, అధికారాలు కోల్పోతున్నారు. దీంతో వారు మరింత ప్రమాదంలోకి నెట్టబడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం గిరిజనుల కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను రూపొందించింది.

గిరిజనులు నివాసముండే ప్రాంతాలను మూడు వర్గాలుగా విభజించడం జరిగింది. గిరిజనులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు; రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, నాన్-షెడ్యూల్డ్ ప్రాంతాలు. అన్ని గిరిజన ప్రాంతాలను ప్రత్యేక విభాగంగా భావించి, వాటికి నిధులు కేటాయించడం జరిగింది. ఈ ప్రాంతాలు రాష్ట్రాలలో భాగం అయినప్పటికీ గిరిజనుల ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యతను, వాటి నిర్వహణను కేంద్ర ప్రభుత్వమే తీసుకుంది. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో గిరిజన ప్రాంతాల మెరుగైన నిర్వహణ కోసం 'పంచ్‌శీల్' అనే ఐదు నియమాలకు రూపకల్పన చేయడం జరిగింది. ఆ ఐదు నియమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

* గిరిజనులు తమ సొంత విధానంలో అభివృద్ధి చెందడానికి; తమ సంస్కృతిని, కళలను రక్షించుకునేందుకు వారికి స్వేచ్ఛ ఉండాలి.

* భూమి, అడవులపై గిరిజనులకు ఉన్న హక్కులను గౌరవించాలి.

* గిరిజనులకు శిక్షణనిచ్చి, వారి అభివృద్ధి కోసం వారిని బృందాలుగా తయారు చేయాలి. మొదట కొంతమంది సాంకేతిక నిపుణుల అవసరమున్నా, వారిని క్రమంగా తగ్గిస్తూ రావచ్చు. అధికార నిర్వహణ, ఇతర అభివృద్ధి కార్యకలాపాల కోసం బయటివారు అతి తక్కువ మంది ఉండేలా చూడాలి.

* గిరిజనులపై మరీ ఎక్కువ నిర్వహణ ఉండరాదు. అనేక పథకాలతో వారిని ముంచెత్తరాదు. గిరిజనుల సొంత సాంస్కృతిక, సామాజిక సంస్థల ద్వారా పని జరిగేట్లు చూడాలి.

* ఎంత సొమ్ము వెచ్చించాము అనేదానికన్నా, జీవన ప్రమాణాలు ఎంతమేరకు మెరుగుపడ్డాయన్న దృష్టి నుంచి ఫలితాలను చూడాలి.



గిరిజనుల సమగ్ర అభివృద్ధి దృక్పథంలో స్థూలంగా రెండు విధానాలు ఉంటాయి. అవి సంరక్షణ మరియు ప్రోత్సాహ విధానాలు. గిరిజనుల భూ, ఆటవీ వనరులు; సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా ప్రణాళికలను రూపొందించారు. గిరిజనుల కోసం అనేక రాజ్యాంగ పరమైన సదుపాయాలున్నాయి. అవి:

* గిరిజన తెగలను రాజ్యాంగపరంగా గుర్తించాల్సి ఉంటుంది.

* వివిధ ప్రాజెక్టులు, పథకాల అభివృద్ధి కోసం షెడ్యూల్డ్ ప్రాంతాలను ఏర్పరచడం.

* పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల్లో వారికి ప్రత్యేక ప్రాతినిధ్యం

* విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వారికి ప్రత్యేక అవకాశాలు

* గిరిజనుల స్థానిక భాషలను గుర్తించాలి, వారికి విశ్వాసం కలిగించే వాతావరణాన్ని సృష్టించాలి.

పైన పేర్కొన్న రాజ్యాంగపరమైన అవకాశాలే కాకుండా, భారత ప్రభుత్వం ఐదవ, ఆరవ షెడ్యూల్డ్‌లను మరియు చట్టాలను కూడా రూపొందించింది. ఐదో షెడ్యూల్డ్ కింద కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసే అధికారం కలిగి ఉంటుంది. ఆరో షెడ్యూల్డ్ కింద – అసోం, మేఘాలయలలోని గిరిజన ప్రాంతాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన జిల్లా మరియు స్థానిక మండళ్లకు ప్రత్యేక అధికారాలు సంక్రమిస్తాయి. భూనిర్వహణ, అటవీ నిర్వహణ, గిరిజన బృందాలకు పెద్దను నియమించే అధికారం, వారసత్వ వివాదాలు, వివాహాలు, విడాకులు, సామాజిక నియమాల విషయంలో ఈ మండళ్లకు ప్రత్యేక అధికారాన్ని ఇవ్వడం జరిగింది.

1961లో షెడ్యూల్డ్ ప్రాంతాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ గిరిజనుల జీవన విధానంలో కలుగజేసుకోకుండా వారి అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించింది. గిరిజనుల జీవితాలను కేవలం ఆర్థికాభివృద్ధి మాత్రమే మెరుగుపరచలేదని కూడా ఈ కమిషన్ అభిప్రాయపడింది. వారి వనరులు ఉదా: భూమి, అడవులు, పశుసంపద, ఉమ్మడి ఆస్తులు, కుటీర, గ్రామీణ పరిశ్రమలు మొదలైన వాటిని కూడా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పేర్కొంది. గిరిజన స్థానిక చట్టాలను; వారి సామాజిక, మతపరమైన అలవాట్లను, ఉమ్మడి ఆస్తుల నిర్వహణ సంప్రదాయాలను గౌరవిస్తూ; సామాజిక, ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు, ప్రాజెక్టులను ఆమోదించే అధికారాన్ని కల్పించేందుకు, గ్రామస్థాయిలో వాటిని అమలుపరిచే అధికారాన్ని గ్రామపంచాయితీలకు కట్టబెడుతూ పంచాయితీల (షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తింపు) చట్టం, 1996 (PESA చట్టం, 1996) చేయబడింది. దీని ప్రకారం గ్రామ పంచాయితీలు, గ్రామ సభలు వారి కోసం రూపొందించిన ప్రణాళికలు, ప్రాజెక్టులను అమలుపరిచే అధికారాన్ని కలిగి ఉంటాయి.




ప్రణాళికా సంఘం గిరిజనుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. అన్ని పంచవర్ష ప్రణాళికల్లో గిరిజనుల అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాలు ఉండేట్లు చూడడం జరిగింది. మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56) కాలంలో గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాలు ఉండే ప్రాంతాల్లో వారి సంపూర్ణ అభివృద్ధి కోసం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు (CDPలు) ప్రారంభించడం జరిగింది. రెండో (1956-61) పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థానికాభివృద్ధి శాఖ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక బహుళార్థక గిరిజన బ్లాకులు (SMPT)లను ఏర్పాటు చేసింది. హోంశాఖ స్థానికాభివృద్ధి శాఖకు నిధులు కేటాయించేది. మూడో (1961-66) పంచవర్ష ప్రణాళికా కాలంలో SMPT బ్లాకుల పేరును గిరిజనాభివృద్ధి బ్లాకులు(TDB)గా మార్చడం జరిగింది. గిరిజనులు 60% కన్నా ఎక్కువగా అన్ని ప్రాంతాలలో ఈ TDBలను ప్రారంభించారు. ప్రతి స్థానికాభివృద్ధి బ్లాక్‌కు రూ. 12 లక్షలు కేటాయించడం జరిగింది. మూడు వార్షిక ప్రణాళికల (1966-69) కాలంలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది. నాలుగో (1969-74) పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రాంత దృక్పథ విధానంలో కాకుండా లక్ష్య దృక్పథ విధానంలో గిరిజనుల అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రారంభించడం జరిగింది.

చిన్న తరహా రైతుల అభివృద్ధి సంస్థ(SFDA), సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ (MFALDA)ను, కరువుబారిన పడే అవకాశమున్న ప్రాంతాల కార్యక్రమం (DPAP)ను నెలకొల్పి, పైన పేర్కొన్న ప్రాతిపదికల ఆధారంగా వ్యక్తులను గుర్తించి, వారి అభివృద్ధి కోసం పని చేయాలని నిర్ణయించడం జరిగింది. నాలుగు గిరిజనాభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగింది. మొదటి పంచవర్ష ప్రణాళిక నుంచి నాలుగో పంచవర్ష ప్రణాళిక వరకు భారత ప్రభుత్వం గిరిజనుల విద్య, ఆర్థికోన్నతి, ఆరోగ్య, గృహనిర్మాణం మొ.వి. అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి సారించింది.



ఐదో (1974-79) పంచవర్ష ప్రణాళికా కాలంలో గిరిజనాభివృద్ధి కోసం ఒక నూతన దృక్పథాన్ని పాటించడం జరిగింది. నాటి నుంచి గిరిజన సబ్‌ప్లాన్(TSP) వ్యూహాన్ని అనుసరిస్తూ దాని ఆధారంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల గిరిజనాభివృద్ధి పథకాలను కలిపి నిర్వహించడంపై దృష్టి కేంద్రీకరించింది. సమగ్ర గిరిజనాభివృద్ధి ప్రాజెక్టు (ITDP) ద్వారా ఈ పథకాలకు ఆర్థిక సహాయం అందించడం ప్రారంభించింది. మొదటి గిరిజన సబ్‌ప్లాన్ (1974-79) సందర్భంగా గిరిజనుల అణచివేతను నిర్మూలించే కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడం జరిగింది. ఆరో (1980-85) మరియు ఏడో (1985-90) పంచవర్ష ప్రణాళికా కాలంలో TSPలను కొనసాగించారు. ఎనిమిదో(1992-97) పంచవర్ష ప్రణాళికా కాలంలో TSPలతో పాటు సవరించిన ప్రాంత అభివృద్ధి దృక్పథం (MADA), విడి విడి అభివృద్ధి ప్రణాళికలు (SDP) మరియు ఆదిమ గిరిజనాభివృద్ధి ప్రణాళికలు (PTDP)లపై దృష్టి పెట్టడం జరిగింది. తొమ్మిదో (1997-2002) పంచవర్ష ప్రణాళికా కాలంలో బలహీన వర్గాల్లో తగినంత ఉత్పాదకతా ఉపాధి, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత మీద దృష్టి పెట్టడం జరిగింది.

1999, అక్టోబర్‌లో గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంస్థలను, ఏజెన్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం సామాజిక న్యాయం, సాధికారత శాఖను విడగొట్టి ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. ఐదో పంచవర్ష ప్రణాళికా కాలంలో గిరిజన ఉపప్రణాళిక దృక్పథాన్ని అనుసరించడం జరిగింది. దీని ప్రకారం గిరిజనుల జనాభా ఆధారంగా వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిధులను కేటాయించారు. ఈ TSP వ్యూహాన్ని వివిధ పథకాల ద్వారా 23 TSP రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 196 సమగ్ర గిరిజనాభివృద్ధి ప్రాజెక్టులు (ITDP)/సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీలు (ITDA), 259 సవరించిన MADA ప్రాంతాలు, 82 క్లస్టర్లు, 75 ఆదిమ గిరిజన బృందాల (PTGలు) ద్వారా అమలు చేస్తున్నారు. TSP కింద ఆదాయ పెంపు కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు దేశంలో గిరిజన నిర్వహణ బలోపేతం చేస్తున్నారు. వివిధ గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

విద్యావకాశాలు పెంచేందుకు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్పులు, ప్రత్యేక కోచింగ్/శిక్షణ మొ.వి.

* మైనర్, మధ్య తరగతి నీటి పారుదల సౌకర్యాలు, పశుపోషణ సదుపాయాలు కల్పించడం ద్వారా వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలను మెరుగు పరచడం.

* కలపేతర అటవీ ఉత్పత్తులు, వ్యవసాయోత్పత్తుల కోసం రుణ, మార్కెటింగ్ సదుపాయాలు

* గిరిజన రైతుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు

* వ్యవసాయాభివృద్ధి కోసం నీటిపారుదల, విద్యుత్ సదుపాయాలు, చిన్న తరహా, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు

* కమ్యూనిటీ సెంటర్లు, కమ్యూనిటీ వ్యవస్థ ఏర్పాటు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ విద్యుదీకరణ, సురక్షితమైన తాగునీరు, రహదారులు, ఇతర సౌకర్యాల ద్వారా గిరిజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధి.

* ITDP, MADA, క్లస్టర్ మరియు PTG ప్రత్యేక సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టులు.

TSP నిధులను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు, కేంద్ర ప్రత్యేక సహాయం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 (1) కింద అందే గ్రాంట్స్, కేంద్ర పథకాల కింద అందే నిధులు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద అందే నిధులు, వివిధ ఆర్థిక సంస్థల ద్వారా అందే నిధులనుంచి సేకరిస్తారు. ప్రభుత్వం గిరిజన జనాభాను ఆధారం చేసుకుని TSPకి అనుగుణంగా రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలకు నిధులను కేటాయిస్తుంది. అదే విధంగా, కేంద్ర శాఖలు/విభాగాలు గిరిజనాభివృద్ధి కోసం TSP కింద నిధులను కేటాయిస్తాయి.

గిరిజనులు ఉత్పత్తి చేసే కలపేతర అటవీ ఉత్పత్తులు మరియు వారి వ్యవసాయోత్పత్తులకు తగిన మద్దతు ధర కోసం గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య (TRIFED)ను నెలకొల్పడం జరిగింది. గిరిజనులకు రుణసదుపాయం, ఉపాధి కల్పన, శిక్షణ కోసం జాతీయ షెడ్యూల్డ్ కులాలు, షెడూల్డ్ తెగల ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్ (NSFDC)ను స్థాపించారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం, మౌళిక సదుపాయాల పథకాలను ప్రారంభించడం కోసం, గిరిజనులను అణచివేత నుంచి రక్షించడం కోసం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ(ITDA)లను నెలకొల్పారు. సాధారణంగా ITDA ప్రాజెక్టులను బ్లాక్‌స్థాయిలో అమలు చేస్తారు. ఇప్పటివరకు దేశంలో 194 సమగ్ర గిరిజన అభివృద్ధి ప్రాజెక్టులు (ITDP)లు/ ITDAలు ఉన్నాయి.

1999లో ప్రణాళికా సంఘం కేంద్ర త్రైపాక్షిక స్థాయీ సంఘాన్ని





నెలకొల్పింది. ప్రణాళికా సంఘం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్, సంబంధిత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు దీనిలో సభ్యులుగా ఉంటాయి. 2002లో గిరిజన వ్యవహార మంత్రిత్వ శాఖ ఎస్టీలు, ఇతర వర్గాల మధ్య ఉన్న అంతరాలను తొలగించేందుకు ప్రత్యేక ప్రాజెక్టులకు నిధుల విడుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, ఆహార భద్రత, గృహవసతి, ఇతర హక్కుల కోసం నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సవరించింది.

గిరిజనాభివృద్ధి పథకాలను ప్రధానంగా రెండు విధానాల్లో అమలు చేస్తున్నారు. ఒకటి బ్లాక్ స్థాయిలో కమ్యూనిటీ దృక్పథం. రెండోది TSP కింద సమగ్ర గిరిజనాభివృద్ధి దృక్పథం. గిరిజనాభివృద్ధి కార్యక్రమాల్లో గిరిజనుల భాగస్వామ్యం ఉండేట్లు చూడటానికి, వారి చిన్నచిన్న అవసరాలకు తగినట్లుగా స్పందించడానికి మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో కమ్యూనిటీ అభివృద్ధి దృక్పథాన్ని రూపొందించడం జరిగింది. ఈ విధానంలో భాగంగా భౌగోళికంగా వేరుగా ఉన్న ప్రాంతాలు, కొండ ప్రాంతాల ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు గిరిజన అభివృద్ధి బ్లాకులను గుర్తించడం జరిగింది.

మరింత మెరుగైన ఫలితాలను రాబట్టడానికి కమ్యూనిటీ దృక్పథాన్ని సమీక్షించిన అనంతరం, TSP సమగ్ర దృక్పథాన్ని రూపొందించారు. గిరిజనాభివృద్ధి కోసం వనరులను సంపూర్ణంగా ఉపయోగించుకోవడం ఈ దృక్పథం లక్ష్యం. TSP ద్వారా ప్రతి గిరిజన బృందం కోసం ప్రత్యేకంగా సమగ్రాభివృద్ధి దృక్పథాన్ని రూపొందించడం జరిగింది.

గిరిజనాభివృద్ధి కోసం వివిధ పథకాలు: స్థూలంగా గిరిజనాభివృద్ధి పథకాలను కేంద్ర పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అన్న రెండు వర్గాలుగా విభజించవచ్చు. కేంద్ర పథకాలకు కేంద్ర ప్రభుత్వమే మొత్తం నిధులను అందిస్తుంది. రాష్ట్ర పథకాల్లో కొంత భాగాన్ని కేంద్రం అందిస్తే, మిగతా సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. గిరిజనుల అభివృద్ధి, వారి సామాజిక సాధికారత కోసం గిరిజనాభివృద్ధి మంత్రిత్వ శాఖ 10 కేంద్ర పథకాలను, ఆరు కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలు చేస్తోంది. పోస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్పులు, బుక్‌బ్యాంకులు, మెరిట్ విద్యార్థులకు సహకారం అందించడం, గిరిజన బాలబాలికల కోసం హాస్టళ్లు మొదలైన విద్యాపథకాల ద్వారా గిరిజనుల సామాజిక సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోంది. అంతే కాకుండా TSP ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాలలు, అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్యాసంస్థలు, వారు ఎమ్‌ఫిల్, పీహెచ్‌డీ డిగ్రీలు సాధించేందుకు రాజీవ్‌గాంధీ జాతీయ ఫెలోషిప్‌లను అందజేస్తున్నారు.

వృత్తివిద్యా శిక్షణా కేంద్రాలు, జాతీయ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పొరేషన్ (NSTFDC) ద్వారా ఎస్టీలు, మరీ ప్రత్యేకించి ఎస్టీ మహిళలకు తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయం, రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి మరియు ఆర్థిక కార్పొరేషన్ (SSTDFC) ద్వారా ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్లకు ఆర్థిక సాయం అందించడం, కలపేతర అటవీ ఉత్పత్తులు, వ్యవసాయోత్పత్తులకు TRIFED ద్వారా మార్కెటింగ్ సహకారం, వారి వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర లభించేలా చేయడం తదితర కార్యకలాపాల ద్వారా గిరిజనుల ఆర్థిక సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోంది. పదో పంచవర్ష ప్రణాళికా కాలంలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ. 1,322.40 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఇది తొమ్మిదో పంచవర్ష ప్రణాళికా కాలంలో విడుదల చేసిన రూ. 640 కోట్లకన్నా దాదాపు రెట్టింపు అని చెప్పవచ్చు.

వివిధ పథకాలు, కార్యక్రమాల కింద గిరిజనుల అభివృద్ధి కోసం సంస్థాగత ఆర్థిక సహాయం అందించడమన్నది ఒక ముఖ్యమైన అంశం. ఆదాయ వృద్ధి కార్యక్రమాలు సాధారణంగా బ్యాంకుల మీద, రుణ సదుపాయం మీద, మార్కెట్ లింకేజీల మీద ఆధారపడి ఉంటాయి. వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, NSTFDC, TRIFED లాంటి వివిధ ఆర్థిక సంస్థలు, రుణాలు, గ్రాంట్లు, సబ్సిడీలు, మార్జిన్ మనీ తదితర ఇతర విధానాల ద్వారా వారికి ఆర్థిక సహాయం అందుతుంది.

గిరిజన వ్యవహారాల శాఖతోపాటు మానవ వనరుల అభివృద్ధి శాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జలవనరులు, కార్మిక ఉపాధిశాఖ, విద్యుత్ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, గ్రామీణ చిన్న తరహా పరిశ్రమల శాఖ, ఇతర మంత్రిత్వ శాఖలు, విభాగాలు కూడా దేశంలో గిరిజనుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నాయి.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA), సమగ్ర శిశు అభివృద్ధి సేవలు (ICDS), జవహర్ గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (JGSY), ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (PMGSY), ఇందిరా ఆవాస్‌యోజన (IAY), త్వరిత గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం (ARWSP), కేంద్ర గ్రామీణ పారిశుద్ధ్య పథకం (CRSP), జాతీయ కేంద్ర సహాయ కార్యక్రమం (NSAP), జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM), రాజీవ్‌గాంధీ విద్యుద్దీకరణ యోజన (RVKY), భారత్ నిర్మాణ్ (BN), సర్వశిక్ష అభియాన్(SSA), జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (NRLM)



కింద అనేక పేదరిక నిర్మూలన కార్యక్రమాలు/పథకాలను అమలు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, ఇతర సహాయక సంస్థలు గిరిజన హక్కుల పరిరక్షణ కోసం పని చేస్తున్నాయి. ఈ సంస్థలు గిరిజనులు – మరీ ప్రత్యేకించి మహిళలలో చైతన్యం తెస్తూ వారు స్థానిక ప్రజా సంస్థల ఏర్పాటులో, ఆరోగ్య విద్యాసంస్థల ఏర్పాటులో, ఉమ్మడి వనరుల నిర్వహణలో, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకునేలా చేస్తున్నాయి. చేతివృత్తుల కళాకారులను, పశుపోషణను ప్రోత్సహిస్తూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పని చేస్తున్నాయి.

దేశంలో సుమారు ఏడు దశాబ్దాలుగా వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలు/పథకాలను అమలు చేస్తున్నాయి. వీటి వల్ల విద్య, ఆరోగ్యం, తాగునీటి లభ్యత, విద్యుత్, రోడ్డు రవాణా, వ్యవసాయ పద్ధతులు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలలో మెరుగుదల కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే గిరిజనుల జీవితాలు, జీవనోపాధుల్లో కొంత మెరుగుదల ఉంది. అయితే గిరిజనులపై చేసిన ఖర్చుపరంగా చూస్తే వారిలో రావాల్సినంత అభివృద్ధి రాలేదన్నది సుస్పష్టం. ఇంకా అనేక మంది గిరిజనులు ఆకలి కోరల్లోనే చిక్కుకుని ఉన్నారు. ఆరోగ్య సమస్యలు, నిరక్షరాస్యత, హక్కుల ఉల్లంఘన, అణచివేత కొనసాగుతూనే ఉన్నాయి. పై సమస్యలకు తోడు మరో ముఖ్యమైన సమస్య – నిర్వాసితులు కావడం. వారి సాంప్రదాయ జీవనోపాధులు, వనరులు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యానంతరం కూడా ఇంకా అనేక మంది గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు.

గిరిజనుల అభివృద్ధి విషయంలో తగిన ఫలితాలు రాబట్టలేకపోవడానికి – విధానాల రూపకల్పన, వాటిని అమలు చేయడంలో వైఫల్యాలే కారణం. నిర్దిష్టమైన కాల పరిమితి, లక్ష్యాలు కలిగిన స్పష్టమైన, సమగ్ర విధానాలు లేవు. అంతే కాకుండా ప్రభుత్వాలు గిరిజనాభివృద్ధి కోసం తగినన్ని నిధులు కేటాయించడం లేదు. ఈ అరకొర నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం జరగలేదు. గిరిజన ప్రాంతాలలో పాలన కూడా ఒక ప్రధాన సమస్య. అనేక ప్రభుత్వ విభాగాలు గిరిజనులకు సకాలంలో, నాణ్యమైన సేవలు అందించడంలో విఫలమవుతున్నాయి. ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ లేకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. గిరిజనుల అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేసే గిరిజనేతర ఉద్యోగులు లభించడం లేదు. అందువల్ల వనరులతో సుసంపన్నమైన గిరిజన ఆవాసాలు ఇప్పుడు వారికి ఒక శాపంగా మారాయి.

అక్కడ ఉన్న వనరుల కారణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో, గిరిజనులు తమ సహజ నివాస ప్రాంతాల నుంచి తరలించబడుతున్నారు. ఈ క్రమంలో వారు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం కూడా పొందలేకపోతున్నారు. వారి హక్కులు, అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు. విషాదకరం ఏమిటంటే – వివిధ శాఖలు, పౌర సామాజిక సంస్థలు గిరిజనుల అభివృద్ధి కోసం కలిసి పని చేసే విషయంలో విఫలమవుతున్నాయి. గిరిజనుల్లో తమ హక్కులు, అధికారాలపై అవగాహన పెరగడమే ప్రస్తుత తక్షణ కర్తవ్యం. గిరిజనుల అభివృద్ధి విషయంలో వారి అభివృద్ధి కార్యకలాపాలలో మొదటి నుంచి వారి భాగస్వామ్యం నెలకొల్పడమే ముఖ్యమైన అంశం. తమ సంస్కృతి గురించి గిరిజనులకే ఎక్కువ తెలుసు కాబట్టి సాంప్రదాయ విజ్ఞానం, ఆధునిక శాస్త్రాలు కలిస్తేనే గిరిజనుల అభివృద్ధి తొందరగా సాధ్యపడుతుంది. ✸

# హోమియోపతి కేంద్ర పరిషత్తు (సవరణ) బిల్లు, 2015

దేశంలో 1973 నుంచి హోమియోపతిని వైద్య పద్ధతులలో ఒకటిగా గుర్తించడం జరిగింది. ఆలోపతి కాకుండా ఆయుర్వేదం, యునానీ, సిద్ధ, హోమియోపతి మొదలైనవి ఇతర ముఖ్యమైన వైద్య విధానాలు. 1952లో కేంద్ర ఆరోగ్య మంత్రి తాత్కాలికంగా ఒక హోమియోపతి కమిటీని ఏర్పాటు చేశారు. ఇది 1954 వరకు పని చేసింది. ఇదే సమయంలో పార్లమెంట్ కమిటీ ప్రత్యేక ప్యానెల్ దేశంలో మెడిసిన్ మరియు హోమియోపతి కోసం ఒక కేంద్ర పరిషత్తు ఉండాలని ప్రతిపాదించింది. దీనికి అనుగుణంగా 1972లో పార్లమెంట్‌లో ఒక బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. 1973, డిసెంబర్ 17న ఈ కేంద్ర పరిషత్తు బిల్లును ఆమోదించారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి విద్య, పరీక్షలు, ప్రాక్టీస్‌లో ప్రమాణాలను ఏర్పరిచి, వాటిని అమలు చేయడం ఈ బిల్లు లక్ష్యం.

ముఖ్యమైన పరిణామాలు:

* 1969లో భారతీయ మెడిసిన్ మరియు హోమియోపతి పరిశోధనా కేంద్ర పరిషత్తును స్థాపించడం జరిగింది.

* 1983లో భారత ప్రభుత్వం CCH ప్రతిపాదించిన హోమియోపతిలో డిప్లమో మరియు డిగ్రీ కోర్సుల ఉపప్రమాణాలను ఆమోదించడం జరిగింది.

* 1975లో హోమియోపతి ఫార్మాకోపియా ల్యాబ్ మరియు జాతీయ హోమియోపతి సంస్థను నెలకొల్పడం జరిగింది.

* 1978లో కేంద్ర హోమియోపతి పరిశోధనా పరిషత్తును స్థాపించారు.

* 1995లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో భారత మెడిసిన్ మరియు హోమియోపతి వ్యవస్థ (ISM&H) అనే కొత్త శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత దీనిని ఆయుష్ (AYUSH) శాఖగా మార్పు చేశారు.

* 1997లో AYUSH ఆధ్వర్యంలో మొదటిసారిగా జాతీయ సదస్సును నిర్వహించారు.

**సవరణల అవసరం:**

2015లో, హోమియోపతి వైద్య కళాశాలల్లో విద్యాప్రమాణాల నియంత్రణ కొరకు, కేంద్ర హోమియోపతి ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రార్ మరియు దానితో సంబంధమున్న ఇతర అంశాల నిర్వహణ కొరకు 'హోమియోపతి కేంద్ర పరిషత్తు బిల్లు'కు సవరణ చేయాల్సిన అవసరం ఏర్పడింది.

అప్పటికే ఆ చట్టంలో ఉన్న నిబంధనల కారణంగా ఆ చట్టంలో పేర్కొన్న నాణ్యతలను పాటించని కళశాలల్లో అడ్మిషన్ తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉండేది కాదు. దీని వల్ల హోమియోపతి విద్య నాణ్యత విషయంలో రాజీ పడాల్సి వచ్చేది. 2015లో ప్రతిపాదించిన ఈ హోమియోపతి కేంద్ర పరిషత్తు చట్టం, 1973 సవరణ బిల్లు – ఈ క్రింది సవరణల కోసం ఉద్దేశించబడినది.

అ) అన్ని హోమియోపతి వైద్య కళాశాలలు ఏ కోర్సులోనైనా కొత్త బ్యాచ్‌ల అడ్మిషన్ తీసుకోవాలన్నా, లేదా శిక్షణ ఇవ్వాలన్నా (పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల విద్య మరియు శిక్షణ) ముందుగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

ఆ) కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి ఈ అనుమతినివ్వాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదిత సవరణ వల్ల హోమియోపతి విద్యలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడి, ప్రజలకు మెరుగైన హోమియోపతి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

**గత సవరణ:**

నాణ్యత ప్రమాణాలు లేని కళాశాలలు, నాసిరకం విద్యాప్రమాణాలను మెరుగుపరచడానికి హోమియోపతి కేంద్ర పరిషత్తు చట్టం, 1973కు గతంలో 2002లో సవరణ చేయడం జరిగింది. నాణ్యతా ప్రమాణాలు లేని కశాశాలల సంఖ్యను అదుపులో పెట్టడానికి, కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, కళాశాలల్లో కొత్త కోర్సులు ప్రారంభించడానికి ఈ సవరణను ఉద్దేశించారు. కొత్త కళాశాలలను నెలకొల్పాలన్నా, లేదా కళాశాలల్లో కొత్త కోర్సులను ప్రారంభించాలన్నా కేంద్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరి. అయితే అప్పటికే ఉన్న హోమియోపతి కేంద్ర పరిషత్తు చట్టం కింద కేంద్ర ప్రభుత్వానికి ఆ కళాశాలల్లో అడ్మిషన్స్‌ను నిలిపి వేసే అధికారం ఉండేది కాదు. పై కారణాల వల్ల ఈ చట్టం కింద పేర్కొన్న నాణ్యతా ప్రమాణాలు లేని కళాశాలల్లో హోమియోపతి విద్య నాణ్యత విషయంలో రాజీ పడాల్సి వచ్చేది.

ఈ సవరణతో కేంద్ర హోమియోపతి పరిషత్తుకు పర్యవేక్షక సంస్థల నుంచి అలాంటి సమాచారాన్ని కోరే అధికారం వచ్చింది. కళాశాలలు అలాంటి సమాచారాన్ని, వాటి లావాదేవీలను ట్రిప్లికేట్ రూపంలో కేంద్ర పరిషత్తు పేర్కొన్న నిర్ణీత సమయంలోగా అందజేయాల్సి ఉంటుంది. ఆ పర్యవేక్షక సంస్థ లేదా కళశాల నియమాలకు అనుగుణంగా లేనట్లైతే, ఈ చట్టంలోని సెక్షన్ 19 కింద వాటిపై చర్యలు తీసుకోవడానికి ఈ సవరణ అవకాశం కల్పిస్తుంది.

**తాజా సవరణ:**

తాజా సవరణ ప్రకారం, ఈ చట్టం కింద పేర్కొన్న నాణ్యతా ప్రమాణాలు కలిగిన హోమియోపతి కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి అనుమతి చేసే అధికారం కలిగి ఉంటుంది. ఈ తాజా సవరణ ద్వారా ప్రతి కళాశాల తనిఖీలో భాగంగా కేంద్ర హోమియోపతి పరిషత్తు ఇన్‌స్పెక్టర్లు, విజిటర్లు అడిగిన సమాచారాన్ని, పత్రాలను, రికార్డులను అందజేయాల్సి ఉంటుంది.

తగిన నాణ్యతా ప్రమాణాలు లేని హోమియోపతి వైద్య కళాశాలలకు అనుమతులను నిరాకరించడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది. ఏ కోర్సులోనైనా కొత్త బ్యాచ్ ప్రారంభించడానికి ముందు కేంద్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరి అని ఈ బిల్లు పేర్కొంటుంది. ఇలాంటి అనుమతి పొందని కళాశాలలు ఇచ్చే డిగ్రీలను గుర్తించడం కూడా జరగదు. అంతే కాకుండా, కొత్త బ్యాచ్‌కు ఇచ్చే అడ్మిషన్ ఐదేళ్ల కాలానికి వర్తిస్తుంది. ✷

# సమర




'సమర' కమ్యూనిటీ ఆధారిత సంస్థ. ఇది ప్రజాస్వామిక కార్మిక వర్గానికి చెందిన అల్పసంఖ్యాక లైంగిక వర్గం మరియు సెక్స్ వర్కర్లతో ఏర్పాటు చేయబడింది. దీనిని 2005 సం॥రంలో బెంగుళూరులో స్థాపించబడి 2010 సం॥రంలో సొసైటీగా రిజిష్టర్ చేయబడింది. ఇది ఆర్థిక మరియు సామాజికంగా వెనుకబడిన హిజ్రా, గే మరియు పురుష సంపర్కర్ల కోసం పనిచేస్తుంది. ఈ సంస్థ సంపంగిరాంనగర్, బెంగుళూరు ఉంటూ 6 అనుబంధ కమ్యూనిటీ ఆధారిత సంఘాలను కలిగి ఉంది. అవి: సమర సొసైటీ-ధార్వాడ, సమర సొసైటీ-దొడ్డబల్లాపుర, సమర సొసైటీ-రామనగర, సమర సొసైటీ-యశ్వంత్‌పూర్, సమర సొసైటీ - రామ్మూర్తి నగర్ మరియు సమర సొసైటీ - జయనగర.

లైంగిక అల్పసంఖ్యాక వ్యక్తులు గానీ లేదా సంఘాలు గాని సమరలో సభ్యులుగా చేరొచ్చు. ఇప్పటి వరకు ఇందులో 1400 సభ్యులు ఉన్నారు. ఇది బెంగుళూరు పట్టణ ప్రాంతాలలో 90 సైట్‌ల నుండి 4282 మంది సెక్స్ వర్కర్లతో పనిచేస్తుంది. మరియు ఈ కార్యక్రమం కోసం 88 మంది క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేస్తున్నారు. ఇది కమ్యూనిటీ కోసం పోలీస్ వారికి అవగాహన కార్యక్రమాలు లేదా చైతన్య పరిచే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. కమ్యూనిటీని ప్రభుత్వం ICTC, ART కేంద్రాలకు, అలాగే ప్రాజెక్టు నడిపే ICTCలకు సంబంధాలు ఏర్పాటు చేయడం. అలాగే స్థానిక గూండాలు, పోలీస్‌ల వారితో వచ్చే సమస్యలను పరిష్కరిస్తుంది.

సమర ఇప్పటివరకు ఇద్దరి ట్రాన్స్‌జెండర్ల పేర్లను మార్చు చేసింది. 14 మందికి జెండర్ సర్టిఫికెట్లను ఇప్పించింది. 16 మందికి డ్రైవింగ్ లైసెన్స్‌లను, 119 మంది పాన్ కార్డులు మరియు 10 మందికి బ్యాంక్ ఖాతాలను కల్పించింది. శిక్షణా కార్యక్రమంలో భాగంగా 17 మందికి కంప్యూటర్ శిక్షణ, 8 మందికి బ్యూటీషియన్ శిక్షణ మరియు 17 మందికి స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణను ఇప్పించింది. అంతేగాకుండా ఈ సంస్థ ఇప్పటివరకు 44 కేసులను పరిష్కరించింది. అందులో 30 కేసుల వరకు పోలీసులకు సంబంధించినవి. ఇదేకాకుండా సమర కమ్యూనిటీ కోసం 24 గం॥లు హెల్ప్‌లైన్ ఏర్పాటుచేసి తద్వారా కమ్యూనిటీ పనిచేస్తున్న సంస్థలలో గూండాలు మరియు పోలీసులు మరియు స్థానిక ప్రజలతో వచ్చే సమస్యలను పరిష్కరిస్తుంది. ✷



# జనవికాస్

'జనవికాస్ ట్రస్ట్' 1987 సం॥రంలో అహ్మదాబాద్, గుజరాత్ రాష్ట్రంలో 'ఇండియన్ ట్రస్ట్ చట్టం' ద్వారా ట్రస్ట్‌గా ఏర్పాటు చేయబడింది. దీనియొక్క ముఖ్య లక్ష్యం: ప్రజాస్వామిక మరియు లౌకిక సమాజాన్ని నిర్మించడం లేదా బలోపేతం చేయడం. అలాగే పేద, బలహీన మరియు వెనుకబడిన వర్గాలలో మరియు సుస్థిరమైన మార్పులు తీసుకరావడం. జనవికాస్ మహిళా సాధికారత, జెండర్‌పై అవగాహన, జీవావరణం మరియు పర్యావరణం, సామాజకి న్యాయంలో ముఖ్యంగా చిన్నపిల్లల విద్యపై, యువకులకు, వెనుకబడిన తరగతులవారికి జీవనోపాధులను కల్పించుట మరియు క్షేత్రస్థాయి సంస్థలకు శిక్షణలు మరియు సర్వీస్ సపోర్ట్ అందించుట మొ.వి.వాటిపై పనిచేస్తుంది.

జనవికాస్ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలలో భాగంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టింది. అవి: 1. యూత్ డెవలప్‌మెంట్ భాగంగా 2014-15 సం॥రంలో వివిధ వృత్తి విద్యా శిక్షణలలో 693 మందికి శిక్షణ కల్పించింది. అందులో 586 మంది శిక్షణ పూర్తిచేసుకొని వివిధ సేవారంగాలలో పనిచేస్తున్నారు. 2. స్వయం ఉపాధి పథకంలో భాగంగా 1011 మంది (స్త్రీ/పురుషులు) శిక్షణ పూర్తి చేసుకొనగా అందులో 501 మంది స్వయం ఉపాధితో చిన్న వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. 3. హ్యూమన్ అండ్ ఇనిస్టిట్యూషన్ డెవలప్‌మెంట్ రిసోర్స్ సెంటర్ (HIDRC) పథకం ద్వారా గత సంవత్సరంలో మహిళా సమస్యలైన గృహహింస మరియు వైవాహిక అసమ్మతి మొ.వి. సంబంధిత 113 సమస్యలను పరిష్కరించింది. 4. అంతర్గత నిర్వాసితులకు సంబంధించిన పథకం ద్వారా 948 కుటుంబాలు లబ్ధి పొందారు. RTI చట్టం సహకారంతో 10 పాఠశాలకు అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి చేయడంలో భాగంగా బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేసింది. 5. విద్యా కార్యక్రమాలలో భాగంగా సుమారు 50,000 మంది పిల్లలకు తగిన పాఠశాల సిబ్బందితో పాటు ప్రాథమిక సౌకర్యాలు, ఆహారం మొ.వి. వసతులతో నాణ్యతగల విద్యను అందిస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి పేద విద్యార్థులకు ఉపకారవేతనాలతో పాటు ఇతర వసతులను కల్పించింది.

జనవికాస్ పాకీ పని విధానాన్ని నిర్మూలించడంలో భాగంగా, అందులో పనిచేసేవారికి సాధికారత పరచుట మరియు వారితో కమ్యూనిటీ ఆధారిత సంఘాలను ఏర్పాటుచేసి వాటి బలోపేతానికి కృషిచేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా 741 మరుగుదొడ్లను ఆ ప్రాంతంలో నిర్మించి, 251 కుటుంబాలను ఆ వ్యవస్థ నుండి విముక్తులను చేశారు. అలాగే 2290 మంది స్వీపర్లకు శుభ్రపరుచుటలో భద్రత కల్పించే పరికరాలను ఏర్పాటు చేశారు. మరియు కమ్యూనిటీ ఆధారిత సంఘాల ద్వారా 32 విద్యా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి 1025 మంది పిల్లలను చేర్పించారు. ✷

**శిక్షణా సంస్థలు**

1. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్
http://www.cihner.org.in/

2. నార్త్ ఈస్ట్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్
http://nedfindia.org/

3. నార్త్ ఈస్ట్ నెట్‌వర్క్
http://www.northeastnetwork.org/

4. సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అప్రప్రియేట్ డెవలప్‌మెంట్ ఎఫర్ట్స్ (SPADE) http://spadeindia.org/

# పెద్దపొర్ల గ్రామైక్య పరస్పర సంఘం

పెద్దపొర్ల గ్రామైక్య పరస్పర సంఘం (VO), పెద్దపొర్ల గ్రామం, ఉట్కూర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి చెందినది. ఈ VOని 17.09.2013 నాడు ఏర్పాటుచేశారు. ఈ VO పరిధిలో 40 మహిళా స్వయం సహాయక సంఘాలు (SHGలు) మరియు 3 వికలాంగుల స్వయం సహాయక సంఘాలు, 526 మహిళా మరియు వికలాంగుల సభ్యులతో ఏర్పాటు చేయబడింది.

VO ఆఫీస్‌బేరర్లు: అధ్యక్షులు – టి. సంధ్యమ్మ, ఉపాధ్యక్షురాలు – డి. అంజమ్మ, కార్యదర్శి – శివరాణి బాయి, సహాయ కార్యదర్శి – వి. అలివేలు మరియు కోశాధికారి – కె. పద్మమ్మ. ఇందులో అన్ని SHGల అధ్యక్షులు ఈ VOలో నిర్వాహణ కమిటీగా ఉంటారు. ఈ VO ప్రతి SHGల నుండి రూ.300/-లు సభ్యత్వ రుసుము క్రింద వసూలు చేస్తుంది. మరియు రూ.1500/-లు మూలధనం వాటా క్రింద చెల్లిస్తుంది. ప్రతినెల 4 మరియు 18వ తేదీలలో VO సమావేశాలను సొంత భవనంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి సమావేశాలకు గైర్హాజరు అయిన సభ్యుల నుండి రూ.20/- వసూలు చేస్తున్నారు. విలేజ్ బుక్‌కీపర్ (VBK)కు రూ.2000/-లు వేతనంగా చెల్లిస్తుంది. ఈ VO స్త్రీ నిధి ద్వారా రూ.26,35,920ల వరకు రుణం తీసుకొంది. మరియు వాటర్‌షెడ్ కార్యక్రమం ద్వారా రూ.3,60,000ల రుణం పొందింది. SHGలకు రూ.5,80,000 అప్పు ఇవ్వడం జరిగింది. అలాగే మండల సమాఖ్య నుండి రూ.7,21,600లు ఆదాయాభివృద్ధి కార్యక్రమం క్రింద పొందింది. సామాజిక పెట్టుబడి నిధి (CIF) కింద రూ. 1,50,000 కలిగి ఉంది. ఈ VO చిన్నపొర్ల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్‌తో (TSGB) బ్యాంక్ లింకేజీ కలిగి ఉంది. ఈ బ్యాంక్ SHGసభ్యులకు రూ. 80,00,000 రుణం ఇచ్చింది. ఈ VOలో 40 SHG సభ్యులకు ఉన్నతి పథకం కింద రూ.15,00,000లు పొందినారు. ఈరోజు వరకు VO రూ.2,94,015 పొదుపు కలిగి ఉంది. ఈ VO 14 రకాల పుస్తకాలను కలిగి ఉంది, ముఖ్యంగా తీర్మాణ పుస్తకం, రశీదు పుస్తకం, క్యాష్‌బుక్, ఓచర్‌బుక్, లోన్‌లెడ్జర్, స్టాక్ ఓచర్ మరియు వ్యక్తిగత పాస్‌పుస్తకాలను నిర్వహిస్తుంది. ఈ VO సభ్యులకు ఎస్సీ, ఎస్టీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, అంతర్గత అప్పులు, సామాజిక పెట్టుబడి నిధి (CIF) ఇస్తుంది. 284 సంఘ సభ్యులు అభయహస్తం పథకానికి నమోదు చేసుకున్నారు. అందులో 90 మంది సభ్యుల పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు ఉపకారవేతనాలు పొందారు మరియు 28 మంది సభ్యులు పింఛన్లు పొందుతున్నారు. ఈ VO ద్వారా మరణించిన 40 మంది సభ్యురాళ్లకి అభయహస్తం క్రింద రూ.30వేలు అందజేసింది. 385 మంది సభ్యులు ఆమ్ ఆద్మీ యోజన పథకానికి నమోదు చేసుకున్నారు. 14 మంది జనశ్రీ యోజన పథకానికి నమోదు చేసుకున్నారు. ఈ VO 3 రకాల కమిటీలను నిర్వహిస్తుంది. అవి: 1. లోన్ రికవరీ కమిటీ, 2. బ్యాంక్ లింకేజీ కమిటీ, 3. నిరుపేదల కమిటీ. ✷

పథకం/కార్యక్రమం

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెద్దపొర్ల గ్రామం, ఉట్కూర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఏప్రిల్ 2006 సం॥రం నుండి విజయవంతంగా అమలవుతుంది. ఈ గ్రామంలో మొత్తం 1050 మంది జాబ్‌కార్డులు పొందారు. గ్రామంలో 70 శ్రమశక్తి సంఘాలు (SSS) మరియు 1 వికలాంగుల శ్రమశక్తి సంఘం (SSS) ఉన్నాయి.

ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) సూచనల మేరకు నర్సింహులు-అదనపు ప్రోగ్రాం ఆఫీసర్ (APO), APO సూచనల ద్వారా శ్రీనివాస్ రెడ్డి-టెక్నికల్ అసిస్టెంట్ (TA), మరియు TA సూచనల ద్వారా భాను-ఫీల్డ్ అసిస్టెంట్ (FA)పనిచేస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబం సంవత్సరంలో 100 రోజులు పనిని, వికలాంగులకు 150 రోజుల పనిని కల్పించడం జరుగుతుంది. FA క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించడం, లబ్ధిదారుల హాజరును నమోదు చేయటం, పని పరిమాణం కొలతలను తీసుకొని ఎప్పటికప్పుడు పై అధికారులకు నివేదించటం జరుగుతుంది. లబ్ధిదారులు చేసిన పనికి రోజుకు రూ.160లు పొందుతారు. ఇట్టి డబ్బులను ఉపాధి కూలీల బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. కూలీలు తమ బ్యాంకు ఖాతాల ద్వారా డబ్బును పొందుతారు. ఈ పథకం ద్వారా గ్రామంలో లబ్ధిదారులు ఆదాయ భద్రతను పొందుతున్నారు. ఈ పథకం పనులు ఎక్కువగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఉంటాయి. ఈ మూడు నెలల్లో 20 శాతం ఎక్కువ వేతనం పొందుతారు. ఇందులో భాగంగా చెరువులో పూడిక తీయడం, చెక్ డ్యాంల నిర్మాణం, రోడ్ల నిర్మాణం, కందకాలు తొలగించడం, కరకట్టలను నిర్మించడం, SC, ST భూములను సాగుచేయుట వంటి కార్యక్రమాలు చేస్తారు. అలాగే పారిశుద్ధ్యంలో భాగంగా మరుగుదొడ్లను నిర్మించారు. ✷

సదుపాయం

## పెద్దపొర్ల అంగన్‌వాడీ కేంద్రం - 1

మహబూబ్‌నగర్ జిల్లా, ఉట్కూర్ మండలం, పెద్దపొర్ల గ్రామంలో 2 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. గ్రామ మొత్తం జనాభా సుమారు 3500. ఇందులో 1-అంగన్‌వాడీ కేంద్రాన్ని 2002 సం॥రంలో ఏర్పాటు చేశారు. 1298 మంది జనాభా ఈ కేంద్రం పరిధిలోకి వస్తుంది. ఈ కేంద్రంలో 35 మంది పిల్లలు నమోదు కాగ, వారిలో ప్రస్తుతం 30 (మగ-17, ఆడ-13) మంది పిల్లలు, 10 మంది గర్భిణీలు మరియు 19 మంది బాలింతలు సేవలను పొందుతున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్‌గా ఉషా బాయి, ఆయాగా నర్సమ్మలు పనిచేస్తున్నారు. ఇది ఉ॥9 గం.ల నుండి సా॥4 గం.ల వరకు పనిచేస్తుంది.

ఈ కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజు గ్రుడ్లు, 75 గ్రాములు కూరగాయలు, పప్పుతో కూడిన ఆహారాన్ని అందిస్తారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు నూనె, కోడిగ్రుడ్లు, 250మి॥లీ పాలను ఆహారంగా ఇస్తున్నారు.

అదికాకుండా, అంగన్‌వాడీ కేంద్రంలో 50 మంది కిశోర బాలికలు (11-14 సం॥రాల మధ్య 10, 15-18 సం॥రాల మధ్య 40) నమోదయ్యారు. వీరికి ఈ కేంద్రం శుభ్రత-పరిశుభ్రత, పోషకాహారం మీద అవగాహన కార్యక్రమం చేపడుతుంది. ఈ కేంద్రంలో పిల్లలకు టీచర్ పాఠశాల పూర్వవిద్యలో భాగంగా ఆటపాటల ద్వారా విద్యను చెప్పటం, బొమ్మలతో ఆడించటం, పాటలు పాడించడం వంటివి చేస్తారు. కేంద్రంలో ఉన్న పిల్లలకు మరియు గర్భిణీలకు ఐరన్ మాత్రలు గ్రామ ANM మరియు ఆశా కార్యకర్తలు సహకారంతో సరఫరా చేస్తారు.

ఈ కేంద్రానికి కావల్సిన ఆహార పదార్థాలు ఉట్కూర్ మండల ICDS కార్యాలయం నుండి పంపిణీ చేయబడుతుంది. అలాగే ఈ కేంద్రాన్ని CDPO, మరియు సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేస్తారు. ✷

## నూతన జీవనోపాధులు

# పాల సేకరణ కేంద్రం

ప్రపంచంలో ఎక్కువగా పాల ఉత్పత్తి చేస్తున్న దేశాలలో భారతదేశం ఒకటి. మొత్తం ఉత్పత్తి అవుతన్న పాలలో 20% మాత్రమే ప్రాసెసింగ్ అవుతున్నాయి. మిగిలిన 80% పాల ఉత్పత్తి అసంఘటిత పరిధిలో ఉంది. అందువల్ల అసంఘటిత రంగంలోని ఉత్పత్తులను ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా పాల సేకరణ కేంద్రాల ద్వారా ఈ రంగంలో స్థిరపడాలి అనుకునే నిరుద్యోగులకు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మంచి ఉపాధి అవకాశంను కల్పిస్తోంది. ముఖ్యంగా దీనికి తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో కూడిన మంచి లాభాలను పొందవచ్చు. ఈ సేకరణ కేంద్రాలకు వచ్చే పాలను పాడి రైతుల నుండి పాలను సేకరించి పాల నాణ్యతను ఎలక్ట్రానిక్ తూకం యంత్రాల ద్వారా పారదర్శకంగా కలపటం, పాలలోని క్రొవ్వును పాలశాతంను లాక్టోమీటర్ ద్వారా కొలిచి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయటం జరుగుతుంది.



వివిధ డెయిరీ, ప్రైవేట్ ఔత్సాహిక వ్యాపారులు, సమిష్టి వ్యాపారం ద్వారా పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి విజయాలను సాధిస్తున్నారు.

ఈ పాలసేకరణ కేంద్రం ఏర్పాటుకు గ్రామం మరియు మండల స్థాయిలో సుమారు రూ.1 లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. దీనిని నిర్వహించేందుకు షాపు, పాలను చల్లబరిచేందుకు రిఫ్రిజిరేటర్, లాక్టోమీటర్ మిషన్, బరువు తూచే యంత్రం, పాల కొలత పాత్రలు (1 లీ., 1/2 లీ., 1/4 లీ.), పాల క్యాన్లు అవసరం ఉంటుంది. షాపు కిరాయి, ప్రతినెల కరెంట్ బిల్లు మొ.వి. అదనపు ఖర్చులు.

ప్రతి పాల సేకరణ కేంద్రం తమ సమీపంలోని పాల డెయిరీలతో పాల సరఫరాకు సంబంధించి ఒప్పందంను కలిగి ఉంటుంది. ఆ ఒప్పందం మేరకు పాల సేకరణ కేంద్రం వివిధ పాల డెయిరీలకు పాలను సరఫరా చేస్తారు. ముఖ్యంగా మదర్ డెయిరీ, విజయ డెయిరీ, ఆల్‌సఫా డెయిరీ, రిలయెన్స్ డెయిరీ, నార్మల్ డెయిరీ, నందిని డెయిరీ, కరీంనగర్ డెయిరీ, అమరావతి డెయిరీ, ఆరోఖ్య డెయిరీ, హెరిటేజ్ డెయిరీ, ధరణీ డెయిరీ మొ.వి.

పాల సేకరణ కేంద్రాలు పాడి రైతుల నుండి పాలను ప్రతిరోజు సేకరించి పాలలో నీరు, కొవ్వుశాతం ఆధారంగా పాడిరైతులకు డబ్బును చెల్లిస్తారు. ఈ విధంగా సేకరించిన పాలను రెండవ దశలో పాల సేకరణ కేంద్రాల నుండి డెయిరీ కేంద్రాలకు తరలిస్తారు. దీనికి గాను డెయిరీల నుండి లీటర్‌కు రూ.1.50/- చొప్పున కమీషన్ పొందుతున్నారు. సగటుగా ప్రతి పాల సేకరణ కేంద్రాలు ప్రతిరోజు 1000 లీటర్ల పాలను సేకరించి డెయిరీలకు సరఫరా చేస్తున్నాయి. పాల సేకరణ కేంద్రంలో అదనంగా పాలను వినియోగదారులకు లీటర్‌కు రూ.52/- చొప్పున అమ్ముతున్నారు. దీంతోపాటు పెరుగు, కోవ, పన్నీరు, క్రీమ్, వెన్న, మరియు నెయ్యి అమ్ముతుంటారు. వీటి ద్వారా అదనంగా రోజుకు రూ. 200-300/-లు అదనంగా ఆదాయం వస్తుంది. శీతాకాలంలో పాల సేకరణ కేంద్రాలు పాడిరైతుల నుండి అధికంగా పాలను పొందుతున్నారు.

పాల సేకరణ కేంద్రాలు యువతకు, ఔత్సాహిక వ్యాపారులకు గ్రామ, పట్టణాలలో ఉపాధిని కల్పించటంతోపాటు చిన్న మరియు పెద్ద పాడి రైతులకు, మహిళా సంఘాలకు మంచి ఆదాయంను కల్పిస్తుంది. దీంతోపాటు అనుబంధ వ్యాపారాలైన హోటల్, స్వీట్‌హౌజ్, టీ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, బేకరీలు పాల ఉత్పత్తులతో లబ్ధిని పొందుతున్నారు. *

## వ్యాపారం

**వ్యక్తిగత**



మొక్కజొన్న కంకులు అమ్మడం

**సమిష్టి**



భామిని VO ద్వారా చీరల అమ్మకం

# పరివర్తన



అనగనగా ఒక ఊరిలో శేషు అనే దొంగ ఉండేవాడు. ఒక రోజు అర్ధరాత్రి దొంగతనానికి రాజమందిరానికి వెళ్లాడు. కాపలాగా ఉన్న సైనికుల కళ్ళు కప్పి అంత:పురానికి చేరుకున్నాడు. ఆ సమయంలో రాజు, రాణి నిద్రపోకుండా మాట్లాడుకుంటున్నారు. శేషుకి వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో వినాలనే కుతూహలం కలిగింది. "మహారాజా ! మన కుమార్తె వివాహం కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు వచ్చాయి" అని మహారాణి అడిగింది. "మహారాణీ ! నదికి అవతల ఉండే ఊరిలో కొంత మంది పుణ్యపురుషులు ఉన్నారనే సంగతి మీకు తెలుసు కదా! వారు రేపు మన ఆస్థానానికి వస్తున్నారు. వారిలో ఒకరికి మన అమ్మాయినిచ్చి వివాహం చేస్తే బాగుంటుంది కదా" అన్నాడు రాజు. అప్పుడు రాణి, "చాలా దివ్యంగా ఉంటుంది మహారాజా" అంది.

ఇదంతా చాటునుంచి వింటున్న శేషు, "నేను కూడా వారితో కలిసిపోయి రేపు వస్తే చాలా బాగుంటుంది" అనుకున్నాడు. అనుకున్నట్లే మరుసటి రోజు పుణ్యపురుషులతో మరుసటి ఆస్థానానికి వచ్చాడు. ముందుగా మంత్రి వచ్చి "యువరాణిని పెళ్ళిచేసుకోవటం సమ్మతమేనా?" అని అక్కడ ఉన్న ఒక్కొక్కరినీ విడివిడిగా అడిగాడు. అందరూ తమ ఆశయాలకి వివాహం వల్ల ఆటంకం కలుగుతుంది, కాబట్టి వివాహం చేసుకోలేమని చెప్పారు. శేషు మాత్రం మౌనంగా ఉండిపోయాడు. అప్పుడు మంత్రి రాజు దగ్గరకు వెళ్ళి "మహరాజా ! వారిలో ఒక్కరిని మాత్రమే మనం వివాహానికి ఒప్పించగలం" అని చెప్పాడు.

అప్పుడు మహారాజే స్వయంగా శేషు దగ్గరకు వచ్చి "మహానుభావా ! మీలాంటి వారితోనే మా కుమార్తె వివాహం జరిపించాలని మా కోరిక. దయచేసి ఈ వివాహానికి అంగీకరించండి" అని కోరాడు. మహారాజు చూపిస్తున్న మర్యాద శేషుకి ఆనందాన్ని కలిగించింది. 'మంచివాడిగా నటిస్తేనే ఇంత ఆనందంగా ఉంది. నిజంగా మంచివాడిగా మారితే ఎంత బాగుంటుందో' అనుకున్నాడు. ఆ క్షణం నుంచే శేషులో పరివర్తన ప్రారంభమయింది. 'మోసం చేసి యువరాణిని పెళ్ళి చేసుకోవడం చాలా తప్పు' అని భావించి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. ఆ తరువాత దొంగతనాలు మానేసి ప్రజలందరికి ఉపయోగపడే మంచిపనులు చేయటం ప్రారంభించాడు. అనతికాలంలోనే ఆ ప్రాంతంలో మంచివాడిగా పేరు తెచ్చుకున్నాడు... ✸

వ్యాపారం

సామాజిక

## GHMC మరియు హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా రూ.5/-లకే భోజనం



## జనవరి 24, జాతీయ బాలికల దినోత్సవం



## పుస్తకాలు

**క్లాసిక్ పుస్తకం**

### కల్చర్ అండ్ సివిలైజేషన్ ఆఫ్ ఏన్సియెంట్ ఇండియా

**రచయిత:** డి.డి. కొశాంబి




'కల్చర్ అండ్ సివిలైజేషన్ ఆఫ్ ఏన్సియెంట్ ఇండియా' అను పుస్తకం భారతదేశ గొప్ప చరిత్రకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మరియు గణిత శాస్త్రజ్ఞుడు అయిన డి.డి. కొశాంబిచే వ్రాయబడింది.

ఈ పుస్తకంలో రచయిత ఉత్పత్తి శక్తులు మరియు ఉత్పత్తి సంబంధాల యొక్క అభివృద్ధిలో భాగంగా ప్రాచీన భారతీయ సమాజం, ఆర్ధిక వ్యవస్థ మరియు సంస్కృతి యొక్క చరిత్రను వివరించారు.

ఇది మరుగున పడి ఉన్న మానవుని 5వేల సం॥రాల నాటి అనుభవాలను వెలుగులోకి తీసుకొచ్చినది. అలాగే ప్రపంచంలో ఇప్పటికీ చరిత్రపై ఉన్న సందేహాలను మరియు అనుమానాలను తీర్చింది. గతంలో గుహలో నివసించే గిరిజనుల నుండి ఇప్పటి గిరిజనులు, వారి నుండి అభివృద్ధి చెందుతున్న భూస్వామ్య సమాజం గురించి వివరించింది.

ఇది నిష్పాక్షికమైనదిగా ఉంటూ ప్రాచీన భారతదేశ నాగరికతను వివిధ కోణాలలో, స్పష్టమైన కథనాలలో వివరించబడింది. అలాగే చిన్న కథనాల ద్వారా ఆదిమ దశ నుండి చివరి దశ వరకు గల చారిత్రక ప్రయాణాన్ని, అలాగే అప్పటి భారతదేశ వ్యవస్థ యొక్క లక్షణాలను ఒక చారిత్రక పద్ధతిలో సహజ పరిణామాలలో వివరిస్తుంది.

కొశాంబి ప్రాచీన భారతదేశ చరిత్ర గురించి ఉద్భవించిన వివిధ ప్రశ్నలకు అనగా మానవుడు సంచారజీవి మరియు పశుపోషణ నుండి వ్యవసాయ దారుడిగా మారుటకు కొత్త మతం అవసరమైందా? మొహెంజొదారో మరియు హరప్పా వంటి ప్రాచీన నగరాలు ఎందుకు అవశేషాలు మరియు పోలికలు లేకుండా నాశనమయ్యాయి? ఆర్యులు ఎవరు – ఇంకా ఎవరైనా ఉన్నారా? కులవ్యవస్థ అనేది ఏ సామాజిక అవసరానికైనా, ఎప్పుడైనా ఉపయోగపడిందా? భారత దేశంలో ఎప్పుడూ కనబడని బానిసత్వ విధానం ప్రాచీన గ్రీస్ మరియు రోమ్ నగరాలలో ఎలా సంభవించింది? ఒకే ప్రాంతంలో, ఒకే సమయంలో బౌద్ధ, జైన మరియు ఇతర వివిధ మతాలు ఎందుకు ఉద్భవించాయి? అనేవాటికి సమాధానాలను ఒక పద్ధతి మరియు సరళమైన వ్యాఖ్యాలలో ఈ పుస్తకంలో వివరించారు.

ఈ పుస్తకం విద్యార్థులకు, పండితులకు మరియు పరిశోధకులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. *

**లేటెస్ట్ పుస్తకం**

### మెటీరియల్ కల్చర్ ఆఫ్ ది ఒరిస్సన్ ట్రైబల్స్

**రచయితలు:** నిత్యానంద పట్నాయక్



'మెటీరియల్ కల్చర్ ఆఫ్ ది ఒరిస్సన్ ట్రైబల్స్' పుస్తకం భారతదేశంలో ఒక గొప్ప ప్రాచీన మరియు ప్రఖ్యాతమైన గిరిజనుల యొక్క సామాజిక మరియు సాంస్కృతిక అంశాలను తెలియజేయడానికి ఆసక్తి కలిగినదై వెలుగులోకి తీసుకొచ్చింది.

ఈ పుస్తకం ఒరిస్సాలో గల అతి పెద్ద గిరిజన తెగ అయిన కోండ్స్‌లో 3 ఉప తెగలను గురించి వివరిస్తుంది. ఈ తెగ ఒరిస్సాలో కోరాపుట్, కలహండి మరియు ఫూల్‌బని జిల్లాల్లో విస్తరించి ఉన్నారు.

ఇది కుటియా కోండు, దొంగారియా కోండు మరియు మాలియా కోండు తెగల యొక్క సాంస్కృతిక జీవన విధానాలను ఒక తెగకు ఇంకొక తెగకు తేడా ఉన్నప్పటికీ వారి సామాజిక మరియు సాంస్కృతిక ఆచరణలో చాలా దగ్గర పోలికలు కలిగి ఉన్నాయని తెలియజేసింది.

ఈ పుస్తకం కోండుల యొక్క నివాసాలు, కళా ఖండాలు మరియు కళా వస్తువుల గురించి కూడా వివరించింది.

ఈ పుస్తకం వివిధ విభాగాలకు చెందిన పండితులకు ముఖ్యంగా మానవశాస్త్రం మరియు సామాజిక శాస్త్రం వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. *

**లేటెస్ట్ పుస్తకం**

### సోషియో–ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్

**రచయిత:** రేఖా టాల్మకి




రచయిత దక్షిణ గుజరాత్‌లో గల వాలడ్ గ్రామ గిరిజన మహిళలపై గొప్ప కృషితో చేసిన క్షేత్రస్థాయి సర్వే ఆధారంగా ఈ పుస్తకం రాశాడు. వాలడ్ గిరిజన మహిళలు సుమారు 5 దశాబ్దాల పాటు గాంధేయవాదాన్ని అనుసరిస్తూ వారి గ్రామాభివృద్ధి కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అనుసరించి అభివృద్ధి చేయటంలో గాంధేయ సిద్ధాంతాలను ఏవిధంగా ఆచరించారని ఈ పుస్తకం వివరిస్తుంది.

అంత్యోదయ అమలులో ఎంతవరకు గాంధేయ ఆదర్శాలను అనుసరించారు. అదేవిధంగా గిరిజన మహిళలలో అతి పేద మహిళల దారిద్ర్యం నుండి ఆర్ధిక అభివృద్ధి దిశలో వెళ్ళారా లేదా అనేది ఈ పుస్తకం వివరించింది.

ఈ పుస్తకం వివిధ స్థాయిల సామాజిక విజ్ఞాన శాస్త్రవేత్తలకు, కార్యకర్తలకు, పరిశోధకులకు, విధానకర్తలకు, మహిళా సంఘాలకు మరియు మహిళా కార్యకర్తలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. *

**ఈ-వనరులు**

| | | |
|---|---|---|
| విలువ గొలుసు | – | http://www.igidr.ac.in/newspdf/srijit/PP-069-09b.pdf |
| ఉపరంగం | – | http://www.cgsird.gov.in/Final%20Report-Goat%20meat%20sub%20sector.pdf |
| ఈ-పుస్తకం | – | http://vidyaonline.org/dl/cultddk.pdf |
| వీడియో | – | https://www.youtube.com/watch?v=kZUkEfGDdjw |

**అనుబంధాలు**

| | | |
|---|---|---|
| బృహత్ ప్రయత్నం | : | http://aksharakriti.org/magazines/doc_download/510-jeevanopadhulusndpjan-2016 |
| క్షేత్రం | : | http://aksharakriti.org/magazines/doc_download/509-jeevanopadhulukshetramhimalaya-region-jan-2016 |
| లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్ నోట్స్ | : | http://aksharakriti.org/magazines/doc_download/507-supplement-livelihoods-management-notes- |

**ఈ-కోర్సు**

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: **186 – 207**

http://aksharakriti.org/magazines/doc_download/504-e-coursejanuary-16

# ‘యోగ’క్షేమం

*__యు__వజన దినోత్సవ శుభాకాంక్షలు! వివేకానందుణ్ని స్మరించుకుందాం!*

*మకర సంక్రాంతి శుభాకాంక్షలు! పొంగల్ శుభాకాంక్షలు!*

*గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు! గాంధీజీని స్మరించుకుందాం!*

ఎవరైనా కానీ ప్రస్తుతమున్న స్థితిని/స్థాయిని/పరిస్థితిని అన్ని రకాలుగా గుర్తించలేనట్లైతే వారు అభివృద్ధి లేదా/మరియు పరిణామంలో నాయకత్వంలో కొనసాగలేరు. ఇందుకోసం మన చుట్టూ ఏం జరుగుతోందన్న దానిపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.

జీవించడానికే జీవితం. అనుభవించడానికే జీవితం. జీవితానికి సహాయం అందించాలి. జీవితాన్ని అభివృద్ధి పరచాలి. మనం జీవితానికి దారి చూపితే, జీవితం మనకు దారి చూపుతుంది. అందువల్ల, మనం ఇక్కడ వర్తమానంలో ఉండాలి. అదే ఆనందం. అదే ఆనందానికి మూలం. ఈ విశ్వం మనల్ని తనలో భాగంగా ఉండేందుకు దయతో అనుమతించింది. మనం గతం యొక్క జ్ఞాపకాలతో, భవిష్యత్ పట్ల ఊహలతో బాధపడుతాం. జ్ఞాపకాలను, ఊహలను మనకై మనమే నిర్వహించుకోవాలి, నియంత్రించుకోవాలి. వాటిని సాధ్యం చేసుకునే వైపు దారి మళ్లించుకోవాలి.

మనం **వర్తమానం**లో ఉన్నపుడే ఆ దారులను కనుగొనడం సాధ్యం. మన జ్ఞానం యొక్క తొమ్మిది కొలతలు/పరిధులను అన్వయించినట్లైతే (హోవార్డ్ గార్డెనర్ సిద్ధాంతీకరించినట్లుగా) –

1. సహజ జ్ఞానం (సహజమైన ప్రపంచం పట్ల స్పందన)
2. సంగీత జ్ఞానం (శబ్దాల పట్ల స్పందన)
3. తార్కిక–గణితపరమైన జ్ఞానం (విశ్లేషణ మరియు తర్కము)
4. అస్తిత్వ జ్ఞానం (మన ఉనికి యొక్క కారణం పట్ల చైతన్యం)
5. ఇతరులతో వ్యవహార జ్ఞానం (ప్రజలు, వారి భావాల పట్ల స్పందన)
6. శరీర–ప్రత్యక్ష కార్యాచరణ జ్ఞానం (మెదడు–శరీరాల సమన్వయం)
7. భాషాపరమైన జ్ఞానం (భావనాత్మక, వ్యక్తీకరణ సామర్థ్యం)
8. అంతర్ముఖ జ్ఞానం (తనను తాను అర్థం చేసుకోవడం)
9. ప్రాదేశిక జ్ఞానం (భౌగోళిక, క్షేత్రసంబంధ, మరియు త్రిమితీయ (3–డీ) దృక్పథం)

ఈ జ్ఞానాలు మనకు ఆలోచనా సామర్థ్యాన్ని కలిగిస్తాయి:

**ఎడమ:** తర్కం, ఏకదిశ, భాషాసంబధిత, కార్యకారణ విశ్లేషణ, సమీక్షాత్మక, నైరూప్య, సంజ్ఞాసూచక, సంఖ్యాపరమైన జ్ఞానం మొద.

**కుడి:** సహజజ్ఞానం, సమగ్రత్వం, భాషేతర, లౌకికేతర, అహేతుక, సంయోజిత, సాదృశ్య, వాస్తవిక, ప్రాదేశిక మొద.

ఈ జ్ఞానాలు ఆలోచనలు/మెదడు ద్వారా రూపుదిద్దుకుంటాయి/ పెరుగుతాయి. దీనిలో పరిణామ, జన్యుసంబంధిత, అనుభవాత్మక, చేతన, అచేతన, అంత:చేతన లాంటి వివిధ రకాల అంశాలు/రకాలు ఉంటాయి. గుర్తుపట్టడం, గుర్తు తెచ్చుకోవడం కూడా దీనిలోనే ఉంటాయి. దీనిలోనే సంయోజనీయత, ప్రకటనాత్మక ఉంటాయి.

చైతన్యంలో వివిధ స్థాయిలుంటాయి (బౌద్ధం) – మొదటి 5 స్థాయిలు మన శరీర ఇంద్రియాలను – చూపు, వినికిడి, ఘ్రాణశక్తి, రుచి, స్పర్శను ఉపయోగించుకుంటాయి. 6వ స్థాయి ఈ ఐదు ఇంద్రియాల నుంచి సేకరించిన సమాచారాన్ని ఒక చోట చేర్చి, దానిని అర్థవంతం చేస్తాయి. 7వ స్థాయి (అంతర్గత జీవితం) – మానో ఆండిస్ అని పిలిచే అంతర్దృష్టి, ‘తను’ అన్న భావన గురించి ఆలోచిస్తుంది; 8వ స్థాయి (అలయ, అచేతన); 9వ స్థాయి (అమల, స్వచ్ఛమైన చేతన )– వ్యక్తి మరియు విశ్వం నిరంతరం సామరస్యంగా ఉండడం, మనం 6 నుంచి 7 నుంచి 8 నుంచి మెల్లగా 9వ స్థాయిని చేరుకోవడానికి ధ్యానం ఉపయోగపడుతుంది.

అందువల్ల **ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, అహం** (అహంకారం, గుర్తింపు) ఇవన్నీ కలిసి అంత:కరణగా ఒకచోటికి చేర్చబడ్డాయి. అవి మన ప్రస్తుత జ్ఞానాన్ని, మన గ్రాహ్యాశక్తిని, వ్యక్తీకరణ సామర్థ్యాన్ని, మన ప్రవృత్తినీ రూపొందిస్తాయి. ఈ మొత్తాన్ని ‘**చిత్తం**’గా పేర్కొంటారు. ఆలోచనా స్రవంతి ఒక శక్తి, **చిత్తలో వ్రిత్తీస్**. మన నిజమైన ఆత్మ ఈ అన్ని ఉపకరణాలు, సామర్థ్యాల వెనుక ఉంటుంది. మన ప్రవృత్తిలో మూడు భాగాలుంటాయి – తమస్సు, రజస్సు, సత్వము. ఈ భాగాల తీవ్రతలో మార్పు ద్వారా వాటి నిర్వహణలో మార్పు తీసుకురావచ్చు. ఈ ప్రవృత్తి నిర్వహణ ద్వారా 100శాతం సత్వ స్వభావాన్ని సాధించవచ్చు. ఇది చాలా ప్రశాంతంగా, నిష్కల్మశంగా ఉంటుంది. అదే సమయంలో చాలా చురుకుగానూ ఉంటుంది. చిత్తము ఎల్లప్పుడు తన సహజమైన, పరిశుద్ధమైన స్థితికి చేరుకోవడానికి ప్రయత్నిస్తుంటుంది. కానీ ఇంద్రియాలు దాన్ని వెనక్కి లాగుతుంటాయి. దానిని అదుపులో పెట్టడానికి, దాని బాహ్య ప్రవృత్తిని అదుపులో పెట్టడానికి మనం చాలా ఏకాగ్రత కలిగి ఉండాలి. ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ జ్ఞానాల సాయంతో మనం అకుంఠిత కృషి చేయాలి. అప్పుడే చిత్తం వికీర్ణ స్థితి నుంచి (ఒకేసారి అనేక పనులు చేయాలనే ఊగిసలాట), అగమ్యగోచరం (నిరుత్సాహం – దీనివల్ల జీవితానికి, ఇతర వాటికి దెబ్బ); తెలుసుకోవడం (మన లోపలి కేంద్రానికి చేరుకోవడం); ఒకే లక్ష్యం (ఏకాగ్రత సాధించడానికి ప్రయత్నించడం), మరియు ఏకాగ్రత (సమాధి, విశ్వంలో ఐక్యం చెందడం). ఈ కృషిని ధ్యానం ద్వారా, మన కర్మ, జ్ఞాన, భక్తి, జ్ఞానయోగం ద్వారా ప్రారంభించి, వాటిని నిర్వహించుకోవచ్చు.

మనం అక్కడికి చేరుకోగలమా? **ఆత్మయోగను అనుసరిస్తే సాధ్యమే.** మనం అందుకు సిద్ధంగా ఉంటే ! మనం కావాలనుకుంటే ! మన అంగీకారాన్ని చేతలుగా మారిస్తే ! మనం అంతర్ముఖులమైతే ! మనం ప్రకృతి గురించి, కళల గురించి ఆలోచిస్తే ! ఆలోచనలనే అలలను ఎలాంటి ప్రయత్నమూ లేకుండా అదుపులో పెట్టగలిగితే ! చీకటిలోంచి వెలుగులోకి పయనించడం ప్రారంభిస్తే! శబ్దాల నుంచి నిశబ్దం వైపు కదలడం ప్రారంభిస్తే! మనం రొదల నుంచి సౌందర్య ఆరాధన వైపు కదిలితే! మన కృషిని కొనసాగిస్తే! మనం మన ప్రయత్నాలను ఆపకుంటే! మనకు ఈ విశ్వంపై విశ్వాసం, నమ్మకం ఉంటే! కృష్ణుడు అంటాడు – తపించే రాధ ఎక్కువ రోజులు ఈ విశ్వంతో ఐక్యత కాకుండా ఉండలేదు.

మా యోగ ప్రపంచంలోకి రండి – మీ ఇంద్రియాలతో అంతర్ముఖులవుతూ, ఈ స్వేచ్ఛా ఆనందమయ విశ్వ ప్రవాహం వైపుకు కదిలి రండి – **చిత్తయోగసిద్ధి** వైపుకు. అందుకు మీరెన్నడూ చింతించరు.

**–జి. మురళీధర్** ✸



**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లి॥ జీవనోపాధులు మరియు అభివృద్ధి రంగంలో 6 నెలల ఇంటర్న్‌షిప్‌ల కోసం ఆహ్వానిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు మీ CVలను పంపించగలరు.**

**ఈ మెయిల్:** laxman26@gmail.com

aksharakriti@gmail.com, jeevanopadhulu@gmail.com



జీవనోపాధులు